# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

శనివారం, జూలై 22, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## అరవింద్.. ఆరోపణలు రుజువు చెయ్

### రాజకీయాల్లో లేని నా భర్తపై విమర్శలా?: ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్, జూలై 21:** తనపై అసత్య ఆరోపణలు చేస్తున్న బీజేపీ ఎంపీ అరవింద్‌కు 24 గంటల సమయం ఇస్తున్నానని, ఈ లోగా తనపై చేసి న ఆరోపణలు రుజువు చేయాలని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత సవాల్ చేశారు. ఒకవేళ ఆరోపణలు రుజువు చేయకపోతే నిజామాబాద్ పులాంగ్ చౌరస్తా లో ఆయన ముక్కుకు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తే బాగుండదని హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్‌లో కవిత మాట్లాడారు. రాజకీయాల్లో లేని తన భర్తపైనా విమర్శలు చేస్తున్నారని, ఇదేం పద్ధతి అని మండిపడ్డారు. చౌక బారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

# కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్‌కు ఎదురొడ్డుతారా?

**అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి**

**ఇంటా, బయటా సమస్యల స్వాగతం**

**కోవర్టుల గోలతో పార్టీ పరిస్థితి అయోమయం**

**మునుపటి వైభవాన్ని కొనసాగించడంపైనే అందరి దృష్టి**



**హైదరాబాద్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. భాగ్యలక్ష్మి ఆలయంలో పూజలు చేసి మరీ.. పార్టీ కార్యాలయంలో అధ్యక్ష స్థానంలో కిషన్ రెడ్డి ఆశీనులయ్యారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇకపై ఆయన పార్టీని నడిపించే తీరు, అందుకు వ్యవహరించే విధానాలపైనే చర్చ జరుగుతోంది.

### సమస్యల స్వాగతం

పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డికి ఇంటా, బయట సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని చెప్పొచ్చు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, నేతల మధ్య పొసగని వైనం వంటి కారణాలతో.. ఆ నేతలందరినీ ఒక్క తాటిపైకి తీసుకురావడం ఆయనకు కత్తి మీద సామే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పార్టీలో కాస్త క్రేజ్ ఉన్న నాయకులంతా పార్టీ విధానాలు, అధిష్టాన నిర్ణయాలతో సంబంధం లేకుండా ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారు. దీంతో పార్టీలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి. ఈటెల రాజేందర్ వ్యవహారాన్నే పరిగణనలోకి తీసుకుంటే.. ఆయన అధిష్టానానికి తెలియకుండా.. సస్పెన్షన్‌లో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలవడం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. దీనిపై ఈటెలను అధిష్టానం మందలించినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో నేతలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి పార్టీని ముందుకు నడపడం కిషన్‌రెడ్డికి పెద్ద సవాలుగానే మారిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### నేతలను అదుపు చేయగలరా:

కిషన్ రెడ్డి విషయంలో వ్యక్తమవుతున్న మరో సందేహం.. రాష్ట్ర స్థాయి నేతలను అదుపు చేయగలగా? పార్టీ విధానాలకు అనుగుణంగా పని చేయించగలరా? అనేవి. ఎందుకంటే ఇప్పుడు బీజేపీ పార్టీలో ప్రతి నేత మీడియా ముందుకొచ్చి తమకు తోచిన రీతిలో మాట్లాడుతున్నారు. ఇవి కొన్ని సందర్భాల్లో పార్టీకి నష్టం కలిగిస్తున్నాయి. అంతే కాకుండా ప్రత్యర్థి పార్టీలకు ఆయుధం ఇచ్చినట్లు కూడా అవుతున్నాయి. దీంతో నేతలు క్రమ శిక్షణతో నడుచుకునేలా చేయడం కూడా ఆయనకు పెద్ద సమస్యగా మారిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలే ఎక్కువగా హడావిడి చేస్తున్నారని వారి వల్లే పార్టీ ఇమేజ్‌కు డ్యామేజ్ కలుగుతోందని పార్టీ పునాదుల నుంచి పని చేస్తున్న నేతలు వాపోతున్నారు.

### కోవర్టుల గోల:

బీజేపీలో ప్రధానంగా వినిపిస్తున్న మరో మాట.. కోవర్టుల గోల. పార్టీలో పలువురు నేతలు బీఆర్ఎస్‌కు కోవర్టులుగా పనిచేస్తున్నారని ఆ పార్టీలోని నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఈ కోవర్టులను గుర్తించడం, వారికి అడ్డుకట్ట వేయడం కూడా ఆయనకు పెద్ద సవాలుగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


### టికెట్ల పంచాయతీలో ఎలా

మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోంది. ఈ నేపథ్యంలో పార్టీలో టికెట్ల కేటాయింపు పంచాయతీ మొదలవడం ఖాయం. ఇప్పటికే పార్టీలో సొంత నేతలు, వలస నేతలు అనే వర్గాలు ఏర్పడ్డాయి. ఈ రెండు వర్గాలు కూడా పలు నియోజకవర్గాల్లో పోటా పోటీగా టికెట్ల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఈ విషయంలో ఆయా వర్గాల మధ్య రాజీ కుదర్చడం, టికెట్ పొందిన వారికి అనుకూలంగా వ్యతిరేక వర్గం వారు పని చేసేలా చూడడం అతి పెద్ద సవాలుగా నిలవనుంది.

### పోరు బాటలో ఎందాకా?

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలని పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. ధరల పెరుగుదల, మౌలిక సదుపాయాల కొరత వంటి అనేక సమస్యలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. వీటిపై ప్రభుత్వ వ్యతిరేకంగా పోరు సాగించే విధంగా కిషన్ రెడ్డి వ్యవహరించగలరా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధరల పెరుగుదల అంశాన్ని తీసుకుంటే దానికి కేంద్ర ప్రభుత్వంతో ముడి పెట్టి.. ప్రత్యర్థి పార్టీలు తిరిగి బీజేపీపైనే విమర్శలకు తెరదీసే అవకాశం ఉంది. దీంతో.. ఈవిషయంలో బీజేపీ నుంచి పెద్దగా ప్రజలు ఆశించక్కర్లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలకు సంబంధించి ఇతర అంశాల్లోనూ ఇదే తీరులో అభిప్రాయాలు వ్యక్తమవతున్నాయి. దీంతో ప్రజా సమస్యలపై పోరు బాటలోనూ - మిగతా 2వ పేజీలో

# త్వరలో పీఆర్సీ?



**సీఎం కేసీఆర్‌తో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి భేటీ**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రికి బ్రీఫింగ్**

**మంత్రి కేటీఆర్‌తో టీఎన్జీవోల సమావేశంలో సానుకూల సంకేతాలు**

**ఎన్నికల్లోగా తీపి కబురుపై సర్కారులో స్పష్టత**

**వారంలోనే రావొచ్చంటున్న ఉద్యోగ సంఘాలు**

**జూలై 1 నుంచే ఐఆర్ కావాలంటున్న ఉద్యోగులు**

**ఈహెచ్ఎస్ అమలుపై పీఆర్సీతో పాటే నిర్ణయం**

**హైదరాబాద్, జూలై 21:** ఉద్యోగుల వేతనాలు, మాజీ ఉద్యోగుల పెన్షన్ల పెంపు కోసం త్వరలోనే వేతన సవరణ సంఘం(పీఆర్సీ) ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. వారంలోనే పీఆర్సీ ఏర్పాటయ్యే అవకాశాలు లేకపోలేదని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. ఇదే అంశంపై శుక్రవారం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. అంతకుముందు గురువారం టీఎన్జీవోల సంఘం నేతలు మంత్రి కేటీఆర్‌తో భేటీ అయ్యారు. పలు డిమాండ్లను ఆయన ముందు పెట్టారు. ముఖ్యంగా వెంటనే పీఆర్సీ ఏర్పాటును ప్రకటించాలని కోరారు. మంత్రి కూడా పీఆర్సీని ఏర్పాటు చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వచ్చిన మొదటి పీఆర్సీ అమలు కాలం ఈ జూన్ 30తో ముగిసింది. జూలై 1 నుంచి కొత్త పీఆర్సీ ప్రకారం వేతనాలు రావాలి. అయితే, ఇంకా పీఆర్సీనిఏర్పాటు చేయలేదు. ఉద్యోగ సంఘాల నేతల విజ్ఞప్తిని కేటీఆర్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫైనాన్స్ స్పెషల్ - 2వ పేజీలో

# తప్పుడు రిపోర్టులు మానుకోండి

**నాపై కొందరు లేనిపోని ఫిర్యాదులు చేశారు**

**కిషన్‌రెడ్డినైనా ప్రశాంతంగా పని చేయనివ్వండి**

**తన వ్యతిరేక వర్గీయులకు బండి సంజయ్ హితవు**

**కిషన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణలో భావోద్వేగం**

**ఈసారి బీజేపీ అధికారంలోకి రాకుంటే కష్టమే**

**పీఆర్సీపై లీకులిచ్చి ఉద్యోగుల్ని మోసం చేసే కుట్ర**

**హామీలు అమలు చేసేదాకా సీఎంను వదలం: బండి**



**హైదరాబాద్, జూలై 21:** బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్.. సొంత పార్టీలోని తన వ్యతిరేక వర్గీయులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జాతీయ నాయకత్వానికి తనపై కొందరు లేనిపోని ఫిర్యాదులు చేశారని, ఇకనైనా అలాంటి వాటిని మానుకోవాలని హితవు పలికారు. కిషన్‌రెడ్డినైనా ప్రశాంతంగా పనిచేసుకోనివ్వాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్ మాట్లాడారు. "నా మీద కొందరు ఫిర్యాదులు చేశారు. అయినా సరే.. కార్యకర్తలంతా బీజేపీ కోసం పనిచేస్తున్నారు. మోదీ పార్టీ ద్వారా మాత్రమే ఎమ్మెల్యేలు కావాలని చాలామంది బీజేపీలో చేరారు. దయచేసి తప్పుడు ఫిర్యాదులు చేయడం, తప్పుడు రిపోర్టులు ఇవ్వడం బంద్ చేయండి. నమ్ముకుని వచ్చిన నాయకులను, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తల ఆశలను వమ్ము చేయకండి. కిషన్‌రెడ్డి సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తి. ఆయననైనా ప్రశాంతంగా పనిచేయనివ్వండి. తెలంగాణలో ఈసారి బీజేపీ అధికారంలోకి రాకుంటే.. మళ్లీ కష్టం" అని సంజయ్ వ్యాఖ్యానించారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఎన్ని ఇబ్బందులైనా పడాలంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. మీడియాలో, సోషల్ మీడియాలో ఫొటోలు రావాలని ఆశపడేవారు అక్కడే ఆగిపోతారని, ప్రజల కోసంపనిచేసే వారే పైకి వస్తారని అన్నారు. కిషన్‌రెడ్డి నాయకత్వంలో మోదీ రాజ్యాన్ని తీసుకొచ్చి తీరతామని, అందరం కలిసికట్టుగా సాగితే విజయం బీజేపీదేనని ప్రకటించారు. సీఎం కేసీఆర్ జీవితమంతా మోసాలమయమేనని సంజయ్ ఆరోపించారు. ఆయన

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ ప్రగతి అద్భుతం



**ప్రజల కోసం టెక్నాలజీ వినియోగిస్తున్న తీరు బాగున్నది**

**ఈ విధానాలను తమిళనాడులోనూ అమలుచేస్తాం**

**ఆ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పలనివేల్ త్యాగరాజన్ ప్రశంస**

**తెలంగాణ ఐటీ విధానాలపై ప్రత్యేకంగా అధ్యయనం**

**హైదరాబాద్, జూలై 21:** తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని తమిళనాడు ఐటీ శాఖ మంత్రి పలనివేల్ త్యాగరాజన్ కొనియాడారు. దేశ ఐటీ రంగంలో బెంగళూరు తర్వాత హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధించిందని ప్రశంసించారు. ఈ రెండు నగరాలకు తోడుగా ఉండాల్సిన తమిళనాడు గత పాలకుల వల్ల ఐటీలో వృద్ధి సాధించలేకపోయిందని చెప్పారు. ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో తెలంగాణ అనుసరిస్తున్న విధానాలను తమిళనాడులోనూ అమలుచేస్తామని చెప్పారు. త్యాగరాజన్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం ఐటీ రంగంలో తెలంగాణ విధానాలను అధ్యయనం చేసేందుకు హైదరాబాద్‌ను సందర్శించింది. తొలుత ఈ బృందం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో సచివాలయంలో సమావేశమైంది. రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని - 2వ పేజీలో

# 4 కోట్ల టన్నులకు వడ్ల దిగుబడి

**త్వరలోనే చేరుకోనున్న తెలంగాణ.. ఇప్పటికే ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్‌వన్**

**ఫుడ్ ప్రాసెసింగ్‌తోనే పంటల మార్కెటింగ్ సాధ్యం**

**రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపిస్తాం**

**అధునాతన మిల్లులను అందుబాటులోకి తెస్తాం**

**మరో 2 కోట్ల టన్నుల ధాన్యం మిల్లింగ్‌కు అవకాశం**

**ఫుడ్ ప్రాసెసింగ్ విధివిధానాలపై ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో కమిటీ**

**ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్**

**ప్రాజెక్టుల పూర్తితో మరింత దిగుబడి**



తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే 3 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తూ దేశంలో నంబర్‌వన్ స్థాయికి చేరుకొన్నది. అందుబాటులోకి వచ్చిన గౌరవెల్లి, మలపేట, బస్వాపూర్ తదితర ప్రాజెక్టులు సహా మరి కొద్దిరోజుల్లో పూర్తికానున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో రాష్ట్రంలో ధాన్యం దిగుబడి మరో కోటి టన్నులకు పెరిగి 4 కోట్ల టన్నులకు చేరుకొనే అవకాశం ఉన్నది.

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం సదా అప్రమత్తంగా ఉండాలి. గోదావరిలో వరద, భద్రాచలం వద్ద ముంపు పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి. శనివారం, ఆదివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలున్నాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

**హైదరాబాద్, జూలై 21(వాయిస్ టుడే):** రాష్ట్రం నుంచి ధాన్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్న నేపథ్యంలో భారీగా పండుతున్న వరిని ఫుడ్‌ప్రాసెసింగ్ ద్వారా మార్కెటింగ్ చేసే మార్గాలను అన్వేషిస్తున్నామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో వరి ధాన్యం దిగుబడి ఏటా 4 కోట్ల టన్నులకు చేరుకొంటుందని, అంత భారీ పంటను భిన్న రూపాల్లో జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు సరఫరా చేస్తేనే రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. పంటల తీరు, ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమ తదితర అంశాలపై సీఎం కేసీఆర్ శుక్రవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవసాయ విధానంలో భాగంగా ఆహార శుద్ధి (ఫుడ్ ప్రాసెస్) పరిశ్రమలను స్థాపించాలని నిర్ణయించామని తెలిపారు. మిల్లింగ్ కెపాసిటీని పెంచేందుకు మరిన్ని అధునాతన రైస్ మిల్లులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే 3 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తూ దేశంలో నంబర్‌వన్ స్థాయికి చేరుకొన్నదని వెల్లడించారు.

అందుబాటులోకి వచ్చిన గౌరవెల్లి, మలపేట, బస్వాపూర్ తదితర ప్రాజెక్టులుసహా మరి కొద్దిరోజుల్లో పూర్తికానున్నపాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో వరిధాన్యం దిగుబడి మరో కోటి టన్నులకు పెరిగి 4 కోట్ల టన్నులకు చేరుకొనే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిల్వ ఉన్న 1.10 కోట్ల టన్నుల వరిధాన్యం, 4 లక్షల టన్నుల బియ్యాన్ని తీసుకోకుండా ఎఫ్‌సీఐ రకరకాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని - మిగతా 2వ పేజీలో



# సంపద సృష్టే.. అసలైన రాజకీయం

**ముఖ్యమంత్రి కేసీఆర్ బలంగా నమ్మేది అదే**

**సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల ప్రగతి**

**తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాల్లో అగ్రగామి**

**ప్రారంభంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం**

**కొందరు రాష్ట్రం నాశనం కావాలని చూశారు**

**కేంద్ర వివక్ష ఉన్నా సొంత కాళ్లపై నిలబడినం**

**అభయ్ త్రిపాఠి స్మారకోపన్యాసంలో కేటీఆర్**

హైదరాబాద్ అంటే.. నార్త్ ఇండియా మీట్స్ సౌత్ ఇండియా , ఆపర్చునిటీ మీట్స్ టాలెంట్.. దోశ మీట్స్ పరాటా, డాటా సైన్సెస్ మీట్స్ లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ మీట్స్ బయాలజీ

- మంత్రి కేటీఆర్

సంపద సృష్టే అసలైన రాజకీయం (గుడ్ ఎకనామిక్స్ ఈజ్ గుడ్ పాలిటిక్స్) అని ముఖ్యమంత్రి కేసీఆర్ బలంగా నమ్ముతారని, ఇప్పుడు తెలంగాణ అగ్రగామిగా ఎదగటానికి అదే కారణమని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధికి తెలంగాణ చిరునామా అని పునరుద్ఘాటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో జరిగిన 'అభయ్ త్రిపాఠి స్మారక ఉపన్యాస' కార్యక్రమంలో ఆయన - మిగతా 2వ పేజీలో



# 25న శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల

**హైదరాబాద్, జూలై 21:** తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త తెలిపింది. అక్టోబర్ నెలకు సంబంధించి రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్ల కోటాను ఈ నెల 25న విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ hytps//tirupatibalaji.ap.gov.inలో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 22 జూలై, 2023

# త్వరలో పీఆర్సీ?

(మొదటి పేజీ తరువాయి)

సీఎస్ రామకృష్ణారావు సీఎంను కలిసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బ్రీఫింగ్ ఇచ్చారు. అయితే, ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా త్వరలోనే పీఆర్సీ వేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు దగ్గరకు వచ్చిన నేపథ్యంలో ఉద్యోగులకు తీపి కబురు చెప్పాలనే స్పష్టమైన ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పీఆర్సీ ఏర్పాటు చేయబోతున్నట్లు శుక్రవారం వాట్సాపలో వార్త చక్కర్లు కొట్టింది. పీఆర్సీని ఏర్పాటు చేయడంతో పాటు జూలై 1 నుంచి మధ్యంతర భృతి(ఐఆర్)ని అమలు చేయాలని టీఎన్జీఓల సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. టీఎన్జీవోలు, ఇతర ఉద్యోగ సంఘాల వారు ఇదే అంశంపై చర్చించుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా ఐఆర్ ఎంత అడగాలన్న దానిపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలున్నాయి. వీరంతా కలిసి ఐఆర్‌ను ప్రభుత్వానికి ప్రతిపాదిస్తారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఫిట్‌మెంట్ అమల్లోకి వచ్చే వరకు ఐఆర్‌ను వర్తింపజేస్తారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస)ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పీఆర్సీ ఏర్పాటు సమయంలోనే ఈహెచ్ఎస్ మీద ప్రభుత్వం స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఉద్యోగులు, పెన్షనర్ల వేతనాల నుంచి ప్రతి నెలా రూ.500 చొప్పున కాంట్రిబ్యూషన్‌ను ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. దీనితో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) పైనా రాష్ట్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది. 2004 సెప్టెంబర్ నుంచి నియమితులైన ఉద్యోగులు ప్రస్తుతం సీపీఎస్ కింద ఉన్నారు. ఇలాంటి 1.20 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సీపీఎసను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. ఈ అంశాన్ని టీఎజ్జీవోల సంఘం సీఎం దృష్టికి తీసుకెళ్లింది. సీపీఎసను రద్దుపై అధ్యయన కమిటీని వేయాలని కోరిం ది. కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని సమాచారం. సీపీఎసను రద్దు చేసిన ఇతర రాష్ట్రాల్లో ఈ కమిటీ అధ్యయనం చేసి, ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది. అనంతరం ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగ సంఘాలు వివరిస్తున్నారు.

# తెలంగాణ ప్రగతి అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

టీ-వర్క్స్, టీ-హబ్, వీ-హబ్, టీ-ఫైబర్ కార్యాలయాలను సందర్శించింది. అనంతరం ఐటీ కారిడార్‌లోని టెక్‌మహీంద్రా కార్యాలయంలో పలువురు ఐటీ పరిశ్రమల భాగస్వాములతో సమావేశమైంది. ఈ సందర్భంగా ఐటీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, విధానాలను ఐటీ శాఖ అధికారులు తాగ్యరాజన్‌కు వివరించారు. అనంతరం త్యాగరాజన్ మాట్లాడుతూ.. తమిళనాడులో ఎలాంటి విధానాలు పాటిస్తే ప్రజలకు మేలు జరుగుతుందో అధ్యయనం చేసేందుకు హైదరాబాద్‌ను సందర్శించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో కొత్త పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేస్తున్నారని ప్రశంసించారు. ఐటీ మంత్రి కేటీఆర్ తమను సాదరంగా ఆహ్వానించి, ఐటీ పరంగా ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారని, అవన్నీ ఎంతో అద్భుతంగా ఉన్నాయని అభినందించారు.

# కోట్లు కురిపించిన టమాట

## పంట అమ్మి రూ.1.84 కోట్లు సంపాదించిన మెదక్ రైతు

## ఒక్క రోజే అత్యధికంగా రూ.13.75లక్షల ఆదాయం

**నర్సాపూర్/కౌడిపల్లి, జూలై 21:** దేశవ్యాప్తంగా టమాటలకు ఉన్న డిమాండ్ కొందరు టమాట రైతులపై కాసుల వర్షం కురిపిస్తోంది. మహారాష్ట్రకు చెందిన ఓ రైతు టమాటాలు అమ్మి రూ.2.8 కోట్లు సంపాదిస్తే.. తెలంగాణకు చెందిన ఓ రైతు ఇప్పటిదాకా రూ.కోటి 84 లక్షలు సంపాదించారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్‌కు చెందిన మహిపాల్‌రెడ్డి అనే రైతు ఈ ఘనత సాధించారు. తనకున్న పొలంతోపాటు ఇతరుల భూమిని కౌలుకు తీసుకుని మహిపాల్‌రెడ్డి కూరగాయలు సాగు చేస్తుంటారు. ఈసారి ఎనిమిది ఎకరాల్లో టమాట వేశారు. అయితే, పంట చేతికొచ్చే సమయానికి టమాటాకు మునుపెన్నడూ లేని ధర పలుకుతుండటంతో మహిపాల్ రెడ్డిని లక్ష్మీదేవీ కరుణించింది. ఇప్పటిదాకా ఎనిమిది వేల బాక్సుల(ఒక్కో బాక్సు 25 కిలోలు) టమాటాలు విక్రయించగా మహిపాల్‌రెడ్డికి రూ.కోటీ 84 లక్షలు వచ్చాయి. ఇంకా రూ.కోటి విలువ చేసే టమాట ఆయన వద్ద ఉంది. అయితే, వచ్చిన ఆదాయంలో రూ.50లక్షల వరకు పెట్టుబడి ఖర్చులకు వెళ్తుందని మహిపాల్ రెడ్డి తెలిపారు.

# కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్‌కు ఎదురొడ్డుతారా?



(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ వెనుకంజలో ఉంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

### అధికార పార్టీని ఢీ కొడతారా?

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా బీజేపీ అధ్యక్షుడిగా.. కిషన్ రెడ్డి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతో ఢీ అంటే ఢీ అంటారా? అనే అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీల మధ్య తెరవెనుక ములాఖత్ జరిగిందని, అందుకే బీజేపీపై బీఆర్ఎస్ విమర్శల ధాటి తగ్గిందనే ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నామని ప్రజలకు తెలియజేసేలా కిషన్ రెడ్డి చేపట్టే కార్యక్రమాలు ఎలా ఉంటాయి? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ విషయంలో బండి సంజయ్ నిష్క్రమణ పర్వాన్ని గుర్తు చేసుకుంటూ.. కిషన్ రెడ్డి ఆచి తూచి అడుగులు వేస్తారేమో అనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. వాస్తవానికి బండి సంజయ్ రాష్ట్రంలో బీజేపీకి ఊపు తెచ్చిన విషయం తెలిసిందే. కేసీఆర్‌తో ఢీ అండే ఢీ అనే విధంగా పోరు బాట సాగించారు. కానీ.. హఠాత్తుగా ఆయనను పదవి నుంచి తప్పించడం వెనుక పలు కారణాలున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదల విషయంలో పెద్దగా ఆశలు లేవని ఖరారైన నేపథ్యంలో బీజేపీ అధిష్టానం బీఆర్ఎస్‌తోనే అడుగులు వేయాలనే ఆలోచన చేసిందని.. దీంతో.. రాష్ట్ర స్థాయిలో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా భారీగా పోరాటం చేయాల్సిన అవసరం లేదని.. అదే విధంగా లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితులు తేడా వస్తే.. బీఆర్ఎస్ మద్దతు తీసుకోవాలనే ఆలోచనతోనూ బీజేపీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రంలో బీజేపీ మునుపటిలా పోరు సాగించే పరిస్థితులు ఉండకపోవచ్చనే అభిప్రాయాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి.

### కరెంట్ ఎపిసోడ్‌లో వెనుకంజ

బీజేపీ రాష్ట్రంలో పరిస్థితులపై స్పందించడానికి మీనమేషాలు లెక్కిస్తోందని చెప్పడానికి.. తాజా నిదర్శనం.. ఉచిత కరెంట్ వివాదమే. రైతులకు ఉచిత కరెంట్ ఇవక్కర్లేదనే రీతిలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ వ్యాఖ్యలు చేశారంటూ అధికార పార్టీ నేతలంతా రోడ్లపైకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. తమకు ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనే అని భావించే బీజేపీ మాత్రం ఈ ఎపిసోడ్‌లో ముందు నిలవలేకపోయింది. ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మలచుకోలేకపోయింది.

### బహిరంగ రహస్యంగా..
### ప్రజలు నమ్మకం కోల్పోయిన వేళ

ఇవన్నీ ఒక ఎత్తయితే.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య రహస్య ఒప్పందం ఉందనేది బహిరంగ రహస్యంగా మారింది. దీంతో ప్రజలు కూడా బీజేపీ చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలపై ప్రజల్లో నమ్మకం కుదరడం లేదు. తాజాగా గురువారం డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు కిషన్ రెడ్డి బయలుదేరడం, పోలీసులు అరెస్ట్ చేయడం ఘటనలను కూడా కొందరు రెండు పార్టీల డ్రామాగా వర్ణించే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో బీజేపీకి ప్రజలు, ప్రజా సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేసేలా వారికి నమ్మకం కలిగించేలా వ్యవహరించాల్సిన ఆవశ్యకత పెద్ద ఛాలెంజ్‌గా కిషన్ రెడ్డి ముంగిట నిలిచింది.

*మొత్తంగా చూస్తే.. అధిష్టానం ఏ ఆలోచనతో కిషన్ రెడ్డిని అధ్యక్షుడిగా చేసిందో తెలియదు కానీ.. ఆయనకు మాత్రం అది ముళ్ల కిరీటంగానే మారుతుందనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.*

# తప్పుడు రిపోర్టులు మానుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సంగతి చూసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. వర్షాలతో ప్రజలు, రైతులు అల్లాడుతుంటే పట్టించుకోకుండా ముఖ్యమంత్రి ఫాంహౌసలో పడుకొని తమాషా చూస్తున్నారని మండిపడ్డారు. నూతన పీఆర్సీ వేస్తున్నట్లు మీడియాకు లీకులిచ్చి ఉద్యోగులను మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులు కేసీఆర్ మోసాలను గుర్తించి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎసను ఓడించారని, కొత్త పీఆర్సీ వేస్తానంటున్నాడంటే అది బీజేపీ ఘనతేనని అన్నారు. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం పోరాటాలు చేస్తున్నందున.. రేపో మాపో మీటింగ్ పెట్టి అందరికీ ఇళ్లు ఇస్తానని పేదలను మోసం చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరంలేదన్నారు. కేసీఆర్ పులిచారలు కప్పుకొన్న గుంటనక్క అని, ఎంఐఎం కోసం మైనారిటీలకు రూ.లక్ష సాయం పేరుతో మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. బీసీలందరికీ లక్ష రూపాయలిస్తానని మోసం చేస్తున్నారని, నిరుద్యోగులను, రైతులను, అన్ని వర్గాలనూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. అయినా ప్రజలు నమ్మకపోయేసరికి బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేననే దుష్ప్రచారానికి కేసీఆర్ తెర తీశారని మండిపడ్డారు. బీజేపీ అంటేనే కేసీఆర్‌కు భయమని, అందుకే ఎక్కడికక్కడ అరెస్టులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఏం చేసినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, కేసీఆర్‌ను కలవడానికి వచ్చిన నాయకులు, పార్టీలు అన్నీ కాంగ్రెస్ కూటమిలో భాగస్వాములేనని తెలిపారు.

### సంతృప్తినిచ్చిన నాయకత్వం..

రాష్ట్రంలో బీజేపీని ఈస్థాయికి తీసుకురావడం తనకు చాలా సంతృప్తినిచ్చిందని సంజయ్ అన్నారు. ఇదంతా కార్యకర్తల త్యాగాలు, పోరాటాల వల్లే సాధ్యమైందన్నారు. మహిళా కార్యకర్తలు, ప్రజా సంగ్రామ కార్యకర్తల పోరాటం, తెగువ గొప్పవని, కనీస సౌకర్యాలు లేకపోయినా మోదీ రాజ్యం రావాలి... కేసీఆర్ రాక్షస పాలన పోవాలనే లక్ష్యంతో తనతో పాటు వందల కిలోమీటర్లు నడిచారని ప్రశంసించారు. పాత బస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ఏ పార్టీ కూడా మీటింగ్ పెట్టే సాహసం చేయలేకపోయిందని, అమ్మవారి సాక్షిగా అక్కడ బహిరంగ సభ నిర్వహించి పాతబస్తీ తమదంటూ విర్రవీగిన వారికి బీజేపీ సత్తా ఏంటో చూపించామని అన్నారు.

### తెలంగాణపై ఉక్కుపాదం మోపినవారితో వేదికను పంచుకోలేను: విజయశాంతి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నుంచి ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి అర్ధంతరంగా వెళ్లిపోయారు. ఈ ఘటన పార్టీ వర్గాల్లో చర్చకు దారితీయడంతో.. ఆమె ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకించి, తెలంగాణవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని ప్రయత్నించినవారు ఎవరైనా ఉన్న సందర్భంలో అక్కడ ఉండడం అసౌకర్యం.. అసాధ్యం" అని విజయశాంతి ట్వీట్ చేశారు. కాగా, ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, కిరణ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించే విజయశాంతి ఈ వ్యాఖ్య చేసి ఉంటారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### లక్ష్మణ్ హయాంలో మొదలైన విజయపరంపర
### సంజయ్ పార్టీని గ్రామాల్లోకీ తీసుకెళ్లారు
### రేపటికాలం బీజేపీదే: ఈటల రాజేందర్

తెలంగాణ గడ్డమీద బీజేపీ విజయ పరంపర లక్ష్మణ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మొదలైందని ఆ పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. నాలుగు ఎంపీ సీట్లు గెలిచి, 2019 ఎన్నికల్లోనే తెలంగాణ మాదేనని బీజేపీ చాటి చెప్పిందన్నారు. ఆ తరువాత బండి సంజయ్ నాయకత్వంలో నగరాలకు పరిమితమనుకున్న పార్టీని గ్రామస్థాయికి తీసుకెళ్లగలిగారని పేర్కొన్నారు. గజ్వేల్‌లో శివాజీ విగ్రహాన్ని అపవిత్రం చేసిన వ్యక్తిని అక్కడి యువకులు పోలీసస్టేషన్‌లో అప్పగిస్తే.. వారినే 14 రోజులు జైల్లో పెట్టిన చరిత్ర ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. రేపటి తరం, రేపటి కాలం బీజేపీదేనన్నారు. కాగా, సీఎం కేసీఆర్ ఓ బచ్చా అని ఎంపీ అర్వింద్ వ్యాఖ్యానించారు. ఆయనకు ధైర్యముంటే నిజామాబాద్‌లో పోటీ చేయాలని సవాల్ చేశారు. కేసీఆర్‌పై ఇక యుద్ధమేనని ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రకటించారు. కాగా, తెలంగాణ బీజేపీకి బండి సంజయ్ జోష్ తెచ్చారని ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, ఏపీ బీజేపీ నేత కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# సంపద సృష్టే.. అసలైన రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. 'నూతన రాష్ట్రంగా ఎదుర్కొన్న సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో తొమ్మిదేండ్లలోనే అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదిగిందని చెప్పారు. తెలంగాణను, హైదరాబాద్‌ను సొంత ప్రాంతంగా భావించి అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన వారిని 'వలసదారులు' అని పిలవటం సరికాదని కేటీఆర్ అన్నారు. తన తండ్రి సీఎం కేసీఆర్ సైతం సిద్దిపేట నుంచి హైదరాబాద్‌కు వచ్చారని గుర్తు చేశారు. పక్కా హైదరాబాదీలు, బయటి ప్రాంతాల నుంచి వచ్చినవారిని పోల్చితే బయటి వాళ్లే ఎక్కువగా ఉంటారని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి వచ్చినవారంతా హైదరాబాద్‌ను సొంత ప్రాంతంలాగే ప్రేమిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన ఏ ప్రాంతాన్ని చూసినా బయటివాళ్లే ఎక్కువగా ఉంటారని స్పష్టం చేశారు.

### తెలంగాణ ఏర్పాటు భిన్నం

'గత రెండు, మూడు దశాబ్దాల్లో కొత్త రాష్ట్రాలు ఏర్పడిన పరిస్థితులు వేరు. జార?ండ్ కోసం ప్రజా ఉద్యమం జరిగింది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేశారు. తెలంగాణ మాత్రం దశాబ్దాల ఉద్యమం తర్వాత సాకారమైంది. 2001లో సీఎం కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించిన తర్వాత ఉద్యమం ఊపందుకున్నది. 'బోధించు, సమీకరించు, పోరాడు' అన్న అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయంగా, సామాజికంగా 14 ఏండ్లపాటు పోరాటాలు చేశారు. రాష్ట్రం కోసం అనేక మంది తెలంగాణ బిడ్డలు ప్రాణాలు అర్పించారు. యాదిరెడ్డి అనే ఉద్యమకారుడు ఢిల్లీకి వెళ్లి ఏకంగా పార్లమెంట్ ముందు ఆత్మహత్య చేసుకున్నారు. అందుకే తెలంగాణ ఏర్పాటు ఇతర రాష్ట్రాల కన్నా భిన్నంగా జరిగింది' అని మంత్రి తెలిపారు.

**సంపద సృష్టించాం:** '2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలా బాగుపడు తుందో అని కొందరు ఆసక్తిగా చూస్తే, ఎంతలా నాశనం అవుతుందోనని కొందరు ఎదురు చూశారు. స్వరాష్ట్రంలో ఏర్పడిన మొదటి ప్రభుత్వం కాబట్టి ప్రజలు కూడా ఆకాశమే హద్దుగా అంచనాలు పెట్టుకున్నారు' అని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. దీంతో మౌలిక వసతులు కల్పించటం, సంపద సృష్టించటం, పెంచిన సంపదను అందరికీ సమానంగా పంచటం, చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందించటంపైనే సీఎం కేసీఆర్ దృష్టి పెట్టారని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కట్టుబడి పాలన సాగిస్తున్నామని అన్నారు. తొమ్మిదేండ్లలో సమాంతరంగా దేశవ్యాప్తం ఓగా చాలా జరిగాయని గుర్తు చేశారు. కరెంటు, తాగు, సాగునీరు వంటి మౌలిక సమస్యలను వదిలేసి కొందరు హిజాబ్, హలాల్, యూనిఫాం సివిల్ కోడ్.. ఇలాంటి వాటివెంట పడ్డారని గుర్తుచేశారు. అలాంటి నాన్సెన్స్‌ను ప్రభుత్వం పట్టించుకోలేదని, రాష్ట్రంలో జాతి, కులం, మతం, లింగ బేధం చూపలేదని వివరించారు.



### అనేక సమస్యలు ఎదుర్కొన్నాం: కేటీఆర్

2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత 'ఏ ప్రభుత్వమైనా ప్రణాళిక ప్రకారం నడవాలంటే గణాంకాలు కావాలి' అని సీఎం కేసీఆర్ చెప్పారు. అయితే అప్పటికి అనేక విభాగాల్లో సరైన గణాంకాలు లేవు. దీంతో నిర్ణయాలు ఎలా తీసుకోవాలో అర్థం కాలేదు. మిషన్ భగీరథ అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పైపులైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అప్పుడు తాను పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల మంత్రిగా ఉన్నా. అధికారులను గణాంకాల కోసం అడిగితే '1980ల్లోని డాటా మాత్రమే ఉన్నది, ఆ తర్వాత అప్‌డేట్ చేయలేదు' అని చెప్పారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ నుంచి అందరు సీఎంలు పేదలకు ఇండ్లు కట్టించారు. లెక్కతీస్తే 65 లక్షలకు పైగా ఇండ్లు కట్టినట్టు తేలింది. ఇదే విషయం సీఎం కేసీఆర్‌కు చెప్తే.. 3 కోట్ల జనాభాకు ఇన్ని ఇండ్లు కట్టిన తర్వాత మళ్లీ డిమాండ్ ఎందుకు వస్తున్నది? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడేనాటికే విద్యుత్ లోటులో ఉన్నాం. తెలంగాణలో బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తారు. కాబట్టి ఎక్కువ కరెంటు కావాలి. కానీ ఏ విద్యుత్తు ప్రాజెక్టు ఎవరి ఆధీనంలో ఉండాలో తొందరగా తేల్చలేదు. అయినా సీఎం కేసీఆర్ వెనక్కి తగ్గలేదు. దీంతో విద్యుత్తు ఉత్పత్తి నాడు 8,700 మెగావాట్లు ఉంటే, ఇప్పుడు 18 వేలకు మెగావాట్లకు పెరిగింది. వచ్చే ఏడాది 26 వేల మెగావాట్లకు చేరుతుంది. కరెంటు లోటుతో ఏర్పడిన రాష్ట్రం దశాబ్ద కాలంలోనే ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి చేరడం గర్వకారణం.

నీళ్ల పంపకాలు, విద్యాసంస్థలు, కేంద్ర సంస్థల విభజన వంటి అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. రాష్ట్రానికి కేటాయించిన ప్రతి నీటి చుక్కను వినియోగించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అందుకే గోదావరి, కృష్ణా నదులపై ప్రాజెక్టులు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ చేపట్టాం. మిషన్ కాకతీయతో 46 వేలకుపైగా చెరువులు, కుంటలను బాగు చేశాం. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకం 'కాళేశ్వరం'ను రికార్డు స్థాయిలో పూర్తి చేశాం. ఇది 45 లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు, పారిశ్రామిక అవసరాల్లో 15 శాతం నీటిని అందిస్తున్నది. దక్షిణ తెలంగాణకు జీవరేఖగా మారింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అక్టోబర్ నాటికి పూర్తవుతుంది. దీంతో మరో 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు 2052 వరకు నీటి సమస్య రాకుండా చేశాం. విభజన చట్టంలో కేంద్రం అనేక హామీలు ఇచ్చింది. పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇస్తామని, కోచ్ ఫ్యాక్టరీ, స్టీల్ ఫ్యాక్టరీ ఇలా ఎన్నో ఇచ్చినా ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

# 4 కోట్ల టన్నులకు వడ్ల దిగుబడి



ఇబ్బంది పెడుతున్నదని విమర్శించారు. పరిస్థితి ఇలాగే ఉంటే వరి పంటను పలు రకాల ఆహార ఉత్పత్తులుగా మార్చి ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు ఎగుమతి చేసి, రైతుకు మరింత లాభం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రైస్ మిల్లుల మిల్లింగ్ సామర్థ్యం కోటి టన్నులు మాత్రమేనని, మరో రెండు కోట్ల టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసే సామర్థ్యం మేరకు మిల్లులను ఏర్పాటు చేయాల్సి ఉన్నదని పేర్కొన్నారు. అదనంగా పండుతున్న ధాన్యాన్ని ప్రాసెసింగ్ చేయడానికి అధునాతన రైస్ మిల్లులను ఏర్పాటుచేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### రైతు సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

'పంటకు పెట్టుబడి అందించడం నుంచి ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించి కొనేదాకా దేశంలో మరే రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ చర్యలు చేపట్టామని సీఎం కేసీఆర్ అన్నారు. 'ఇవ్వాళ తెలంగాణ పచ్చబడ్డది. పంట దిగుబడి విపరీతంగా పెరిగింది. రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి. ఇంకా వారి సంక్షేమం కోసం ఫుడ్ ప్రాసెస్ యూనిట్లను ఏర్పాటుచేసి ధాన్యం ఉత్పత్తులు ఎగుమతయ్యేలా చూడాలి. అప్పుడు తెలంగాణ వరికి గిరాకీ పెరిగి రైతు లాభాలు గడిస్తారు. అదనంగా పండే పంటను దృష్టిలో పెట్టుకొని మాత్రమే నూతనంగా అధునాతన మిల్లులు ఏర్పాటు చేయబోతున్నాం. ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసి విధి విధానాలు ఖరారు చేసి కార్యాచరణ ప్రారంభించనున్నాం. అంతర్జాతీయ స్థాయిలో పేరున్న సటాకె' వంటి కంపెనీలతో చర్చించినం. వారితో రేపటి నుంచే కమిటీ చర్చలు జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలి' అని సీఎం కేసీఆర్ ఆదేశించారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని పునరుద్ఘాటించారు. సమీక్షా సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎంవో అధికారులు నర్సింగ్‌రావు, సటాకే' ఇండియా డైరెక్టర్ ఆర్కే బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ విధివిధానాల రూపకల్పనకు కమిటీ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ విధి విధానాల ఖరారు కోసం కమిటీని సీఎం కేసీఆర్ ఏర్పాటుచేశారు. ఆర్థిక శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షుడిగా, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, ఐటీ పరిశ్రమలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి సభ్యులుగా కొనసాగుతారని సీఎం తెలిపారు.

### కేసీఆర్‌కు దివ్యాంగుల ధన్యవాదాలు: వాసుదేవరెడ్డి

**హైదరాబాద్, జూలై 21 (వాయిస్ టుడే):** పింఛన్ రూ.4,116కు పెంచిన సీఎం కేసీఆర్‌కు దివ్యాంగులు రుణపడి ఉంటారని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కే వాసుదేవరెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సంబంధించిన పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులకు గృహలక్ష్మి పథకంలో 5 శాతం రిజర్వేషన్, బధిరులకు ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, పథకాలకు ప్రత్యేక బడ్జెట్, రోస్టర్ పాయింట్ల తగ్గింపు అంశాలను పరిశీలించాలని కోరారు.



## వరద ప్రాంతాల్లో సేవలందించండి

### సిబ్బందికి డీజీపీ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 21 : వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని డీజీపీ అంజనీకుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో 3 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డితో మాట్లాడి గోదావరి వరద పరిస్థితిని సమీక్షించారు.



## ఈహెచ్‌ఎస్ పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ

### ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూలై 21: ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్‌ఎస్)ను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈహెచ్‌ఎస్ పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. టీఎన్జీవో గౌరవాధ్యక్షుడు దేవీప్రసాద్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు శుక్రవారం సచివాలయంలో మంత్రి హరీశ్‌రావును కలిశారు. ఈహెచ్‌ఎస్‌తోపాటు ఇతర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ ఫ్రెండ్లీ సర్కారుగా ఖ్యాతి గడించిందని తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్ల అన్ని రకాల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. ఈహెచ్‌ఎస్ ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా, అత్యున్నత వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఉద్యోగులకు అత్యధిక వేతనాలు, పింఛన్లు అందిస్తూ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. మంత్రి హరీశ్‌రావును కలిసినవారిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, కోశాధికారి గంగారెడ్డి, పెన్షనర్ల జేఏసీ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు పూర్ణచందర్‌రావు, నర్సింగరావు, ఎల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## బస్తి ప్రజలకు సహాయ, సహకారాలు

### ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ (వాయిస్ టుడే): ఎడతెరిపి పడుతున్న వర్షాల నేపథ్యంలో లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ కాలనీ కొంత మేర నీట మునగడం జరిగింది. ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచనల మేరకు నిన్నటి నుంచి లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, ఇతర నాయకులు రాత్రి నుంచి అక్కడే ఉండి బస్తి ప్రజలకు తమ సహాయ, సహకారాలు అందించారు. ఇంట్లోకి పూర్తిగా వచ్చిన వారిని ప్రక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్ నందు తరలించి, భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది అని తెలిపారు. దానిలో భాగంగా ఈ రోజు ఉదయం సుధీర్ రెడ్డి గారు అట్టి ప్రాంతాల్లో అధికారులచే కలిసి సహాయక చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం లోపు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాదాపు 90% పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. ఇప్పుడు జరిగిన ఇబ్బందులకు క్షమించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు కోటేశ్వరరావు, కనకయ్య, మాజీ అధ్యక్షులు తిలక్‌రావు, రాకేశ్ ఠాగూర్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బొంబాయి మరియు నాయకులు, బస్తీవాసులు పాల్గొన్నారు.



## శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఎల్లమ్మ ఆలయాలను దర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి

చెర్లపల్లి, జులై 21(వాయిస్ టుడే ): ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ సాయి నగర్ కుషాయిగూడ లో శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఎల్లమ్మ ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా రాగిడి లక్ష్మారెడ్డి ని సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, పల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోలిపాక అంజయ్య, పలకల నరసింహారెడ్డి, లింగం నాయక్, హీరాలల్ నాయక్ యువజన విభాగం నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నీరజారెడ్డి, ఖదీర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనార్టీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, రాఘవ, శ్రవణ్ కుమార్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, రాహుల్ గౌడ్ సన్నీ గౌడ్ అజయ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధానగర్‌లో పలు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించిన కార్పొరేటర్ మద్ది యుగేందర్



పిర్జాదిగూడ, జులై 21(వాయిస్ టుడే): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బుద్ధానగర్ పరిధిలో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా ,విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి మరియు కాలనీ వాసులతో కలిసి 11వ డివిజన్లో పర్యటన నిర్వహించటం జరిగింది. మరియు డివిజన్ లోని పలు లోతట్టు ప్రాంతాల్లో తిరుగుతూ , ప్రజలను అప్రమత్తం చేశారు , డివిజన్ లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ , ఎటువంటి విపత్తు జరగకుండా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో తగిన ముందు జాగ్రత్త తీసుకుంటున్నామని డివిజన్లోని పలుకాలనీలలో వరద నీరు ప్రవహిస్తుండడంతో వరద ప్రాంతాలను సందర్శించామని, పొంగుతున్న డ్రైనేజీలో వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రజలు ముట్టుకోకుండా జాగ్రత్తలు వహించాలని ముఖ్యంగా డివిజన్ ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలను కూడా అందిస్తానని మద్ది యుగంధర్ రెడ్డి అన్నారు. నిత్యం ప్రజల బాగోగులు చూస్తూ,భారీ వర్షాన్ని సైతం లెక్కచెయ్యకుండా వారు అహర్నిశలు చేస్తున్నా కృషికి మద్ది యుగంధర్ రెడ్డి కి డివిజన్ ప్రజలు, పెద్దలు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అశోక్ రెడ్డి 11 డివిజన్ అధ్యక్షుడు,పాండు గుప్తా, శ్యామ్ గుప్తా, అనిత చౌదరి ( జిల్లా జాగృతి కో కన్వీనర్) జగన్నాథం, శివ శంకర్, నరసింహ రెడ్డి, మోహన్ రెడ్డి, హనుమంత రెడ్డి, ప్రమోద్ రెడ్డి ,ఆదిత్య మోహన్,మహేష్,సంతోష్ రెడ్డి, మల్లారెడ్డి,వెంకట రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శశిధర్, ప్రవీణ్ శంకరాచారి , వెంకటేశ్ ,విజయ భాస్కర్ రెడ్డి, రవి, స్వామి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రులను కలిసిన కురుమ యువ చైతన్య సమితి నాయకులు



బోడుప్పల్, జులై 21(వాయిస్ టుడే) : ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, గ్రామీణ అభివృది శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసిన కురుమ యువ చైతన్య సమితి నాయకులు కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ కురుమ అధ్వర్యంలో మంత్రులను ను కలవడం జరిగిందని దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహన్ని ట్యాంక్ బాండ్ పై ఏర్పటు చెయ్యాలని రెండో విడుత గొర్రెల పంపిని కోసం డిడి లు కట్టివారు ఇబ్బంది పడుతున్నరని అదే విదంగా కురుమ ల అభివృద్ధి కోరకు కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రులను కోరడం జరిగిందని దీనికి వారు సనుకులంగా స్పందించడం జరిగిందని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నర్సింహ కురుమ తెలిపారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% కార్పొరేటర్ కొడే పోచయ్య కురుమ,%ఖజూ% రాష్ట్ర ఉపాధ్యాయులు కుండే వెంకటేష్ కురుమ, కోశాదికారి మిర్యాల నవీన్ కురుమ, కార్యదర్శి కేమిడి సత్యనారాయణ కురుమ, సిద్దిపేట జిల్లా అద్యక్షులు గౌడ్ రాజ్ కుమార్ కురుమ, నల్లగొండ జిల్లా అద్యక్షులు రావుల ఐలయ్య కురుమ, మేడ్చల్ జిల్లా నాయకులు మరియు శివేందర్ కురుమ చింతం భాస్కర్ కురుమ వారి జంపన్న కురుమ,వసూరి కుమార్ కురుమ,యాకన్న కురుమ తదితరులు పాల్గొన్నారని విన్నవించడం జరిగింది.

## మణిపూర్‌లో హింసకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్

సూర్యాపేట : జులై 21(వాయిస్ టుడే ): మణిపూర్ లో హింసకాండ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్ లో కుకి మహిళలను వివస్త్రను చేసి లైంగిక దాడి జరిపి, వారిని నగ్నంగా ఊరేగించి అత్యాచారాన్ని చేసి హత్య చేసినఇద్దరిపై వెంటనేకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి శాంతియుత, సాధారణ పరిస్థితి లు నెలకొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. మణిపూర్ రాష్ట్రంలో పరిస్థితిని అదుపు చేయడంలో బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మణిపూర్ పరిస్థితిలపై




వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి కూడా దేశ ప్రధానికి ఇన్ని రోజులు సమయం పట్టిందా అనిప్రశ్నించారు. చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి మీరు చర్యలు తీసుకుంటారా లేక మమ్మల్ని తీసుకోమంటారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన దుస్థితి తలెత్తిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరన్ సింగ్ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మాత్రం తాత్సారం చేసిన ఈ పరిణామాలదుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాల పై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగినదుర్మార్గానికి దేశ ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించాలని విమర్శించారు. వెంటనే మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని నాగులకు, కుకి గిరిజనులకు భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై విచారణ చేపట్టాలని కోరారు. అల్లర్లకు గురైన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మొత్తం ఘటనపై సిట్టింగ్ జరిగితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 23న బీసీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

కూకట్ పల్లి, జులై 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ లో బీసీ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ నేత మధుగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మధుగౌడ్ త్వరలో నియోజక వర్గ స్థాయి భారీ బీసీ సమావేశం ఏర్పాటు కోసం డివిజన్ వారీగా బీసీలను సమాయత్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కావున బీసీ వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మధు గౌడ్ పిలుపు నిచ్చారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, జులై 21(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రోడ్లపై పలుచోట్ల నిలిచిన వరద నీటిని జీఎచ్ఎంసి సిబ్బందితో తొలగించారు. అలాగే భారీ వృక్షం ఒకటి నాలాలో కొట్టుకువచ్చి రాఘవేంద్రనగర్ కాలనీలోని వంతెన వద్ద అడ్డుపడిందని సమాచారం అందుకున్న కార్పొరేటర్ వెంటనే జీఎచ్ఎంసీ సిబ్బందితో అక్కడకు వెళ్లి చెట్టును తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్ చంద్ర, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, వాసుదేవరావు, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ చేయూతకు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జులై 21(వాయిస్ టుడే)కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని బబ్బుగూడలోని నివాసం ఉంటున్న గణేష్, అనురాధల నివాస గృహం గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గోడ కూలిపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ బాధితులు నివాసం ఉంటున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేటట్లు చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు ఆదేశాలను జారీ చేశారు.



## గోషామహల్ సీటు నాదే

### బీజేపీ యువ నాయకుడు విక్రమ్ గౌడ్

గోషామహల్ జులై 21 (వాయిస్ టుడే) మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ తనయుడు, బిజెపి యువ నాయకుడు విక్రమ్ గౌడ్ తో... ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ భేటి అయ్యారు. శుక్రవారం అబిడ్స్ ఏంజె మార్కెట్ లోని విక్రమ్ గౌడ్ నివాసంలో భోజనం చేసిన ఈటెల... అనంతరం గోషామహల్ నియోజకవర్గంలో తాజా రాజకీయాలపై ఈటెల రాజేందర్ సుదీర్ఘంగా చర్చించారు. మూడు రోజుల క్రితం గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ ని... ఇప్పుడు విక్రమ్ గౌడ్ ని కలవడంపై గోషామహల్ లో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా... విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ... గోషామహల్ సీటు నాదేనని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపి నుంచి గోషామహల్ నియోజకవర్గంలో పోటీ చేస్తానని... అందుకు రాజాసింగ్ ఇంటికి వెళ్లి ఆయన మద్దతు కూడా కోరుతానని పేర్కొన్నారు. నా కుటుంబానికి గోషామహల్ నియోజకవర్గ ప్రజలతో 40 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. రాజాసింగ్ పై పెట్టిన సస్పెన్షన్ బిజెపి కేంద్ర అధిష్టానం పరిధిలో ఉందని... ఆయన సేవలు కూడా పార్టీకి అవసరం కాబట్టి ఆ దిశగా అధిష్టానం చర్యలు తీసుకుంటుందని విక్రమ్ గౌడ్ స్పష్టం చేశారు.

## పార్టీ కార్యాలయంలో బీజేపీ అతిరథ మహారధులను కలసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, జులై 21(వాయిస్ టుడే) నాంపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న జి. కిషన్ రెడ్డిని కలిసిన అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను, నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు డి అరవింద్ కుమార్ ని అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకురాలు రాణి రుద్రమని మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఓ వ్యక్తి మృతికి కారకుడైన డ్రైవర్‌కు ఆరు నెలల సాధారణ జైలుశిక్ష రూ.5 వేల జరిమాన

హైదరాబాద్ : జులై 21(వాయిస్ టుడే) న్యాయస్థానంలో ఝరిగిన విచారణనపై ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2015 నవంబర్ 15న సయ్యద్ బిన్ అలీ (38) రోడ్డు దాటుతుండగా ఆర్ జి కేడియా కళాశాల ముందు నుండి వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మహమ్మద్ రఫీక్ (35) ట్రాఫిక్ సిగ్నల్ ను గమనించ కుండా అతివేగంగా నిర్లక్ష్యంతో వాహనాన్ని నడిపి ఆలీనీ ఢీకొట్టాడు. తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి మృతి చెందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన కాచిగూడ పోలీసులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పబ్బ సందీప్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. క్లేసు పూర్వా పరాలు పరిశీలించిన 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మిజిస్ట్రేట్ ఎం రాజు నిందితునికి సెక్షన్ 304 (ఏ) సెక్షన్ ఐపిసి ప్రకారం ఆరు మాసాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.



## పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి జిల్లా: జూలై 21 (వాయిస్ టుడే న్యూస్): గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ఈరోజు ఉదయం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద గల జాతీయ రహదారిపై మరియు వివిధ వార్డుల్లో శిధిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లను చైర్ పర్సన్ ,మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి మరియు వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి,మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిధిల వ్యవస్థల్లో ఉన్నటువంటి ఇండ్లలో ఉన్న ఇంటి యజమానులకు ఇది వరకే ఖాళీ చేయవలసిందిగా నోటీసులు జరిచేసామని శిధిల వ్యవస్థలో ఉంటున్నటువంటి ఇంటి యజమానులను ఈరోజు పరామర్శించి పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందని దయచేసి ఇంటి యజమానులు అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లరాదని పాఠశాలలకు సెలవుల కారణంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కరెంటు తీగలు స్తంభాలు ఉన్నటువంటి వద్ద పట్టణ ప్రజలు జాగ్రత్త వహించాలని రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నందున మా మున్సిపల్ సిబ్బంది మా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని దయచేసి పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా గాని మా మున్సిపల్ అత్యవసర ఫోన్ నెంబర్ 9988556162 సంప్రదించగలరని అన్నారు ఈసందర్భంగా పోలీసు వారికి మరియు మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు గాదె మాధవి,సరేష్ బాబు,షాహీధ సబీర్ ఖాన్,కొలిపాక శ్రీనివాస్, భూతగడ్డ సంపత్ మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ,టౌన్ ప్లానింగ్ అధికారి అభినవ్ ,ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ ,పెద్దపల్లి %బా×% మహేందర్ యాదవ్ ,జూనియర్ అసిస్టెంట్ అరెపల్లి సురేందర్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, సదానందం, మున్సిపల్ సిబ్బంది సతీష్ ,శంకర్,భూమేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మేయర్ బంగి అనిల్ కుమార్..!

పెద్దపల్లి జిల్లా జూలై 21 (వాయిస్ టుడే న్యూస్) రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది సమావేశం, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలుతున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మేయర్ బంగి అనిల్ కుమార్ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్ , సూపరిండెంట్ మనోహర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్ , నాగ భూషణం , సునీల్ లతో పాటు సానిటరీ సూపర్ వైజర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించి అత్యవసరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేశారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో 24 గంటల పాటు కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సహాయం కోసం ఫోన్ వచ్చిన తక్షణమే డిసాస్టర్ రెస్పాన్స్ టీమ్ స్పందించేలా వాహనాలు , ఇంధనం , పని ముట్లు సిద్ధంగా ఉండాలని అన్నారు. గత అనుభవాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేయాలని ఆదేశించారు. మల్కాపూర్ శివారు లో ముంపు ముప్పు పొంచి ఉన్న ప్రాంతంలో అక్రమంగా వెలసిన గుడిసెలను తొలగించి అక్కడ ఉంటున్న వారికి ప్రమాదం జరగకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ కిట్ అందజేయాలని సూచించారు . ప్రమాదం జరగకుండా బూట్లు , రైన్ కోట్ , చేతి తొడుగులు ధరించి పని చేయాలని అన్నారు. కాలువల్లో పూడిక తొలగించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఖాళీ ప్లాట్లు శుభ్రంగా ఉంచుకోవాలని యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. మెప్మా సిబ్బంది సహకారంతో ప్రతి ఆదివారం పది గంటలకు పది నిమిషాలు , డ్రై డే కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలని అన్నారు. దోమలు పెరగకుండా ఫాగింగ్ చేయడం , ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లీచింగ్ పౌడర్ , సున్నం , ఇతర రసాయనాలు మున్సిపల్ స్టోర్స్ లో తగిన%శీ%త స్టాక్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వర్షాల ప్రభావం తగ్గేంత వరకు మున్సిపల్ సిబ్బంది సెలవులు తీసుకోవద్దని ఆదేశించారు. శిధిలా వస్థలో ఉన్న భవనాలు గుర్తించాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు.



## సిద్దాపూర్ బ్రీజ్‌ని సందర్శించిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు సయ్యద్ హైదర్

నిర్మల్: శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ ప్రాంతానికి సందర్శించి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ఎడతెరిపిలేని వానలకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిద్ధాపూర్ బ్రిడ్జి వద్ద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జి పగుళ్లు తేలి ప్రమాదకరస్థాయికి చేరింది. సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గేట్లు వదలడంతో దాని పరివాహక ప్రాంతాలైన సిద్దాపూర్ బ్రిడ్జి పైనుంచి వర్షపు నీరు ప్రవహించడంతో బ్రిడ్జి గుంతలుగా మారింది. ఆ బ్రిడ్జి దాటి నిర్మల్ పట్టణం నుంచి కౌట్ల,సిద్దిలకుంట, వెల్మల్ గ్రామ ప్రజలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీంతో అక్కడికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సయ్యద్ హైదర్ బ్రిడ్జిని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి నూతన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రవి, అకీఫ్, మోసెబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పోలీస్ స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరగాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్



వరంగల్: పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు స్టేషన్ స్థాయి లోనే న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ అర్థ సంవత్సర నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం కేయుసి సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐ లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా మాట్లాడుతూ పోలీస్ అధికారులు తీసుకునే ప్రతి చర్య బాధితులకు న్యాయం కలిగించే విధంగా ఉండాలని, పారదర్శకంగా పనిచేస్తూ, బాధ్యతతో విధులు నిర్వర్తించాలి. ప్రతికేసులో అధికారుల పనితీరును సమీక్ష చేస్తాను. తప్పు చేస్తే చర్యలు తప్పవని, భూ తగాదా కేసులో ఎస్.ఓ.పి. అనుసరించాలి, హద్దులు దాటి ప్రవర్తించవద్దని, తప్పుడు కేసులు నమోదు చేయద్దని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల సానుభూతితో వ్యవహరించవద్దని, నేరాల నియంత్రణ కోసం విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీయిజంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తుల దినచర్యలను గమనించాలని, డిసిపి స్థాయి అధికారుల నుండి ఎస్.ఐ స్థాయి పోలీస్ అధ్వర్యంలో ఆకస్మిక వాహన తనీఖీలతో పాటు కార్డన్ సర్చ్ లను నిర్వహించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిలు, వసతి గృహాలు (హాస్టల్స్) నిర్వహణపై స్థానిక పోలీసుల పర్యవేక్షణ ఉంచాలని, పోలీస్ స్టేషన్లో చేసే ప్రతి ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం గత ఆరు మాసాల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ జరిగిన నేరాలు, వాటి గణాంకాలు, నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు, దర్యాప్తు తీరుతెన్నులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, కరుణాకర్, సీతారాం, బారీ, పుష్పా ట్రైనీ ఐ.పి.ఎస్ అంకిత్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో గ్యాంగ్ రేప్ చేసిన దుండగులను వెంటనే ఉరి తీయాలి

### లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్



నిర్మల్ : శుక్రవారం జిల్లా కేంద్రంలోని టి ఎన్ జి ఓ భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ మణిపూర్ రాజధాని ఇన్‌పాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంగ్ పోక్ సెక్మయ్ సమీపంలో మే 4న ఈ దారుణమైన ఘటన జరిగిందని ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని అన్నారు పట్టపగలు కుకి తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సమూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో ఇద్దరినీ హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని లంబాడ హక్కుల పోరాట సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్ డిమాండ్ చేశారు బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు కామ్మే సూర్యకాంత్ ఈ ఘటనకు తీవ్రంగా ఖండిస్తున్నామని సభ్య సమాజం సిగ్గుపడేలా చేయడం దారుణమని రాకెట్ యుగములో కూడా ఇలాంటి అనగరిక చర్యలకు పాల్పడడం అటవీక రాక్షసి చర్యలకు పాల్పడటం దారుణమైన ఘటనని ఇలాంటి పునరవృత్తం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశంలో మహిళలపై గిరిజనులపై దళితులపై మైనారిటీలపై దాడులు మానభంగాలు హత్యలు అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ కరువైందని మహిళలు బయట తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు అన్నారు పాకెట్లు పైలెట్లు సైన్సు డెవలప్ అవుతున్న క్రమంలో ఇలాంటి ఘటనాలను జరగడం దురదృష్టకారమాని ఈ ఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా ఊరి శిక్ష పడేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కవులు మహిళలు ముక్త కండంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు



## కడెం ప్రాజెక్టు బారీ వరద నీరు

### కడెం ప్రాజెక్టున సందర్శించిన ఎమ్మెల్యే రేఖా నాయక్

### కడెం ఎంపీపీ చేసిన వాక్యాలను ఖండించిన దస్తురాబాద్ ఎంపీపీ

నిర్మల్ : శుక్రవారం జిల్లా కేంద్రంలోని కడెం మండలం లో ఉదయం కడెం ప్రాజెక్టుకు భారీ వరదరావడంతో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అక్కడికి వెళ్లి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.కలెక్టర్ వరుణ్ రెడ్డినీ రప్పించి అధికారులను ప్రజా ప్రతినిధులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ ముప్పు గ్రామాల్లో ప్రజలను అలర్ట్ చేయాలని చెప్పారు. 12 గేట్ల ద్వారా నీటిని వదలడం జరుగుతుంది అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధైర్యంగా ఉండాలని అన్నారు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అన్నారు గ్రామంలో రెండు రోజులు వర్ష ప్రభావం ఎక్కువ ఉన్నందువల్ల వేరే ప్రాంతాలకు వెళ్లాలని యువత చురుకుగా ఉండాలని కోరారు.వారి వెంట దస్తురాబాద్ ఎంపీపీ ప్రజాప్రతినిధులు వారి వ్యక్తిగత సిబ్బంది సహాయక చర్యలో పాల్గొన్నారు.

## బీ. ఎస్. పి. రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్‌ను సన్మానించిన సోమ లక్ష్మి



వరంగల్ (వాయిస్ టుడే): బహుజన సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ గా పనిచేస్తున్న తనను వరంగల్ జిల్లా బి ఎస్ పి మహిళా అధ్యక్షురాలు గా నియమించిన సందర్భన్ని పురస్కరించుకొని డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ వరంగల్ ఉమ్మడి జిల్లా రివ్యూ సమావేశానికి వచ్చిన డా, ప్రవీణ్ కుమార్ కు అభిమానతో శాలువా, పూల బొకే తో అయన కు చిరు సత్కరం ఆమె చేశారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యత ను నిర్వర్తిస్తానని వరంగల్ జిల్లాలో గల మూడు నియోజకవర్గాలు వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట లలో పార్టీ పటిష్టత కు అలుపెరుగని సేవ భావం పని చేసి, బహుజనులను( బీ. సీ., ఎస్. సీ. ఎస్. టీ., మైనారిటీ ) లతో పాటు ఓ. సీ. ఎఫ్. సీ. కమ్యూనిటీ లో గల పేద ప్రజలను అందర్నీ ఒక్కతాటిపై తీసుకొచ్చి బీ. ఎస్. పి. పార్టీ ప్రాముఖ్యతను పెంచే క్రమంలో కమిటీ లు వేసి డా.ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని సోమ లక్ష్మి తెలిపారు. కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు,జోనల్ మహిళా కన్వీనర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు,ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి

### మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీద వినతి పత్రాన్ని అందజేసిన సుంకేటపోశెట్టి



నిర్మల్ జిల్లా: శుక్రవారం జిల్లా కేంద్రం లొ బీసీ ల లక్ష ఆర్థిక సహాయం పథకం దేవాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్ర కరణ్ రెడ్డి గారి చేతుల మీదుగా 50. మంది బీసీ వృత్తి దారులకు చెక్‌లు అందించడం, జరగినది. సందర్భంగా మంత్రి గారిని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట. పో శెట్టి కల్సి జిల్లాలోని మిగతా 2నియోజక వర్గాలను కూడ త్వరలో ధరకాస్తు చేసుకున్న వారందరికీ లక్ష ఆర్థిక సహాయం చెక్ లు ఇవ్వాలనీ కోరుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలు రాక ముందె ధరకాస్తు దారు లందరికీ చెక్ లు పంపిణీ చేయాలనీ కోరారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న మొలుగురి బిక్షపతి

పరకాల (వాయిస్ టుడే): కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు గా హైదరాబాద్ లోని నాంపల్లి బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయం లో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమలో పరకాల మాజీ ఏమ్మెల్యే బిజెపి నాయకులు మొలుగురి బిక్షపతి పార్టీ కార్యాలయం లో నిర్వహించిన హెూమం మరియు ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు అయన వెంట బిజెపి నాయకులు జయంతి లాల్, మార్తా బిక్షపతి, దుబాసి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్‌లో వర్షానికి కూలిన గోడ తృటిలో తప్పిన పెను ప్రమాదం



వరంగల్ (వాయిస్ టుడే) గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో 29 డివిజన్లో గౌడ వెంకన్న అనే వ్యక్తికి సంబంధించిన పహారిగోడ కూలింది. ఆ సమయంలో దారి వెంట బాటసారులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సమాచారం అందుకున్న తూర్పు నియోజకవర్గం బిఎస్పి పార్టీ ఇంచార్జ్ చిత్రపు పుష్పితలయ సంఘటన స్థలానికి చేరుకొని జెడబ్ల్యూఎంసీ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను ఆమె స్థానికులను ఆరా తీయగా యజమాని వెంకన్నకు సంబంధించిన కాలి స్థలంలో వర్షాల వల్ల నీరు నిలిచి గోడలు నాని కూలింది అని తెలిపారు. ఇదే విషయాన్ని పలుమార్లు జిడబ్ల్యూఎంసి సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ అయినా మేయర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని మేయర్ వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సందర్భంగా పుష్పితలయ మాట్లాడుతూ ఇప్పటికైనా మేయర్, స్థానిక కార్పొరేటర్స్, GHMC అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజా సమస్యలపై స్పందించాలని, ప్రజలకు సరి అయినా అవగాహన కల్పించి కూలిపోయే అవకాశం ఉన్న ఇండ్ల నుండి కాళీ చేపించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణాపాయం కలగకుండా చూడాలని పుష్పితలయ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**బల్దియా కమిషనర్‌తో కలిసి ముంపు ప్రాంతాల పరిశీలన**




హనుమకొండ: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి హనుమకొండ పరిధిలోని వడ్డేపల్లి లోని ఔట్ ఫ్లో ఏరియా, రెసిడెన్సి స్కూల్ (సమ్మయ్య నగర్)సమీపంలో గల బ్రిడ్జ వద్ద ప్రవాహ తీవ్రతను, రాజాజీ నగర్ వద్ద నీటి ప్రవాహాన్ని, నయీమ్ నగర్ నాలాను, కొత్తూరు సమీపంలో గల బ్రిడ్జి, కాకాజీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్,హన్మకొండ జిల్లాలు భారీ వర్షాల నేపథ్యంలో నగరాన్ని రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందని, ప్రస్తుతం ఆరెంజ్ ఆలర్ట్ లోకి రావడం జరిగిందని,స్మార్ట్ సిటీ లో భాగం గా కొనసాగుతున్న స్ట్రోం వాటర్ డ్రైన్ లు,నిర్మించడం జరిగిందని, 2 నేలను అలెర్ట్ గా ఉండాల్సిన అవడం ఉందని, ప్యాచ్ వర్క్ లతో పాటు అవసరమున్న పనులను,కొనసాగుతున్న పనులను పరిశీలించుటకు ఈ వర్షాకాల సీజన్ లో ఉన్నతాధికారులు,సిబ్బంది తో కలిసి ఇట్టి పనులు పూర్తి చేసి మాన్ సూన్ సీజన్ లో సమయం ప్రకారం రక్షణ చర్యలు చేపట్టడం,విస్తృతం గా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపద్యం లో క్షేత్ర స్థాయి లో సిబ్బంది,డి.ఆర్.ఎఫ్.టీము లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 2020 ఫ్లడ్స్ కమిటీ ప్లాన్ ప్రకారం స్మార్ట్ సిటీ,ఇతర పథకాల కింద నగరం లో పలు పనులు చేపట్టడం జరిగిందని, వేసవి కాలం నుండే ముందస్తు చర్యల్లో భాగంగా గా డి సిల్టింగ్ ,ప్యాచ్ వర్క్ పనులు మే నెల లోనే పూర్తి చేయడం జరిగిందని, మాన్ సూన్ పనులే కాకుండా నిరంతరం కొనసాగే పనులతో పాటు మాన్ సూన్ పనుల పై కుడా ప్రత్యేక దృష్టి సారించామని,గతం లో ఏవిధంగా సమయానుకూలం గా పనులు పూర్తి చేశామో,అదే విధంగాగా ప్రస్తుతం కుడా పనులు కొనసాగుతున్నాయని, నగరంలో స్మార్ట్ సిటీ సంబంధ పనులు ప్రణాళిక బద్దంగా కొనసాగుతున్నాయని, స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా రూ. 97 కోట్ల పనులు ప్రోగ్రెస్ లో ఉన్నాయని నిర్దేశిత గడువు లోగా పూర్తి అవుతాయని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

బల్దియా కమిషనర్ మాట్లాడుతూ గత రెండు నెలల నుండి నగరవ్యాప్తంగా డీ సెల్టింగ్ పనులు కొనసాగుతున్నాయని, డీ-సిల్టింగ్ విధానం ప్రకారం అన్ని నాలాలు అంతర్గత రోడ్లు, కాలువలు, డి-సిల్టింగ్ యాక్టివిటీ గా చేపట్టడం జరిగింది. ఇందుకు సంబంధించి టెండర్ ప్రక్రియను నిర్వహించి డిసిల్టింగ్ పనులకు జియో ట్యాగ్ చేసి యాప్ లో నమోదు చేయడం జరిగింది.జరిగిన పని ప్రకారం చెల్లింపులు చేశాం,బల్దియా పరిధి లో నీటి ప్రవాహం తీరును చూస్తే పై నున్న చెరువులు పొంగడం వల్ల అట్టి ప్రవాహాన్ని నగరంలోని డ్రైన్ లు,కల్వర్టు ల ద్వారా యు.టి.కి పంపడం జరుగుతుందని, నగరవ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కల్వర్టు లు,నాలా ల వద్ద అలర్ట్ గా ఉంచడం జరిగిందని,ఒకవేళ అసాధారణమైన నీటి ప్రవాహం, ప్లాస్టిక్ వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడితే వెంటనే తొలగించడానికి మ్యాన్ పవర్ సిద్ధంగా ఉందని, ఏమైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే సంప్రదించడానికి బల్దియా లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తేవడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, సి.ఎం.హెచ్. ఓ.డా. రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయలజిస్ట్ మాధవ రెడ్డి,డి.ఎఫ్.ఓ.శంకర్ లింగం, డి.సి.పి.ప్రకాష్ రెడ్డి, ఈ.ఈ. రాజయ్య,సంజయ్ కుమార్,డి.ఈ.లు రవికుమార్,సంతోష్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరగక ముందే వాగులు వంకలు, చెరువులు బ్రిడ్జ్‌ల దగ్గర హెచ్చరిక బోర్డ్‌లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి

**- జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్**



జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 21,23)వాయిస్ టుడే: ఎడతెరిపిలేని వర్షాల కారణంగా అధికారులతో జడ్పీ ఛైర్పర్సన్ జూమ్ మీటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ ప్రమాదం జరగకుండా వాగులు వంకలు,చెరువులు బ్రిడ్జ్ ల దగ్గర హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలి అని అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ప్రజలు రైతులు విద్యుత్ స్తంభాలు, తెగిన వైర్లుతో అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు, లొతట్టు ప్రాంతాలు, వాగులు, ఒర్రెలు, నీటి ప్రవహక ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ఎంపిడిఓ లు, రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రంగం, స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయం తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని అన్నారు.ప్రజలూ అత్య అవసరం ఐతే తప్ప బయటకు వెళ్ళవద్దు అని సూచించారు.వర్షాకాలం సందర్భంగా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెల్త్, శానిటేషన్ విభాగాలు కలిసి పని చేయాలని ఆదేశించారు. పారిశుద్యానికి, పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యం ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు సంబంధించి ఫాగింగ్, యాంటీ లార్వాల్ వంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు.శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించ్చి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను సూచించారు.ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా కేసీఆర్ ప్రజలకు అండగా ఉంటు కాపాడుకుంటరు అని అన్నారు,అదేవిధంగా జిల్లా మంత్రి ఈశ్వర్ నాయకత్వంలో జిల్లా శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు అందరూ అండగా నిలుస్తామని అన్నారు.ఎవరి విధులు వారు నిర్వర్తిస్తూ,అందరం కలిసి కట్టుగా ప్రజలకు బాసటగా ఉండాలని అన్నారు. ఈ జూమ్ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమనుజనాచార్యులు, కరెంట్ యస్ ఈ సత్య నారాయణ యస్ ఈ ఇరిగేషన్ అశోక్ కుమార్,డీపీవో దేవరజం, ఎంపిడివోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## మణిపూర్ ఘటన పై కేంద్ర ప్రభుత్వం స్పందించి, విచారణ జరిపించాలి మహిళలకు రక్షణ కల్పించాలి


**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్**

కరీంనగర్ టౌన్, జూలై 21 ( వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ,మహిళలను అర్దనగ్ధం గా ఊరేగింపు ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ మణిపూర్ లో గత 80 రోజులుగా అల్లర్లు జరుగుతున్న గాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోరు విప్పకపోవడం సిగ్గుచేటని దేశంలో రోజురోజుకు ఇలాంటి హింసకండ ఎక్కువ అవుతుంది అని ,మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న దాడులు మరియు మహిళను ఊరేగింపు చేయడం దేశం మొత్తం తలదించుకునే విషయం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లనే ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు మణిపూర్ లో ప్రజలు పాల్పడుతున్నారు అని బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చిన అప్పటినుండి ఇలాంటి వాటిని అరికట్టకుండ ,మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అల్లర్లు సృష్టించడం తప్ప ప్రజలకు రక్షణ కల్పించడం లో పూర్తిగా విఫలం అయింది అని అన్నారు. మణిపూర్ ఘటనపై స్వయాన సుప్రీంకోర్టు స్పందించింది అని కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు విప్పడం లేదు అని నరేంద్ర మోడీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే నోరు విప్పుతార అని చివాట్లు పెట్టారు .పోలీసులు నిరసన చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం ఏంటి అని ప్రజసౌమ్య వ్యవస్తలో నిరసన వ్యక్తం చేసే హక్కు లేదా అని ప్రశ్నించారు , మణిపూర్ ఘటన పై చర్యలు తీసుకోవాలని మహిళలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కాంపెల్లిఅరవింద్,గజ్జెల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్,జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, సందేశ్,రాకేష్ నాయకులు ఈశక్ ,చందు, అక్షత్,కిషోర్ పాల్గొన్నారు

## దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలి




మక్తల్ జులై 21 (వాయిస్ టుడే): మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పి డి ఎస్ యు అధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య అధ్యక్షత వహించగా పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న గొడవలో తక్కువ జాతికి(క్కుకి) చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం యావత్ 140 కోట్ల భారతదేశ జనాభాను ప్రపంచ దేశాల ముందు తలదించుకునేలా చేసింది అన్నారు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ గొడవలను సద్దుమణి గించడంలో విఫలమైందన్నారు దేశంలో మహిళలకు రోజు రోజు రక్షణ కరవైతుందన్నారు భారతదేశంలో మహిళలను భరతమాతల గా పూజిస్తున్న ఈ దేశంలో మహిళలను బహిరంగంగా బజారులో ఊరేగించడం అనేది చాలా సిగ్గుచేటు అయిన విషయం అన్నారు. దేశంలో మహిళలను అనేక రంగాలలో ఉన్నత స్థాయికి చేరుస్తామని అన్ని హక్కులు కల్పిస్తామని వాగ్దానాలు ఇస్తున్న ప్రభుత్వాలు నేడు మహిళల పట్ల అమానుషమైన దాడులు చేయడం హింసించడం లాంటివి చూస్తుంటే దేశంలో మహిళలకు రోజురోజుకు రక్షణ అనేది కరువై పోతుంది.



## లండన్ నుండి విచ్చేసిన ట్రస్మా, నీసా సభ్యులకు ఘన స్వాగతం పలికిన ట్రస్మా

కరీంనగర్ టౌన్, జూలై 21 ( వాయిస్ టుడే): ప్రైవేట్ విద్యా వ్యవస్థలో నూతన ఉరవడిని సృష్టించే కార్యక్రమంలో భాగంగా ఈనెల మొదటి వారంలో లండన్ లోని కేంబ్రిడ్జ్ మరియు ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాలను సందర్శించి విద్యా సదస్సులో పాల్గొన్న నీసా అధ్యక్షుడు కులుభూషణ్ శర్మ ఆధ్వర్యంలోని 22 మంది భారత బృందంలో మన తెలంగాణ విద్యావేత్తలుగా తమ వాణి వినిపించి మన రాష్ట్రానికి తిరిగివచ్చిన డాక్టర్ ఈ ప్రసాదరావు, డాక్టర్ జే ఎస్ పరంజ్యోతి , కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. స్వాగత సత్కారాల అనంతరం కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో లండన్ వెళ్లి వచ్చిన విద్యావేత్తలు మాట్లాడుతూ ప్రథమంగా 31 కాలేజీలతో 35 వేల మందిపైగా దేశ విదేశ విద్యార్థులతో పెద్ద నగరమంత లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, నేటివరకు మొత్తం ప్రకటింపబడిన నోబెల్ ప్రైజ్ లలో 13.5 శాతంపైగా కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్లకు ప్రధానం చేయబడ్డాయని , అక్కడ ఉన్న ఉత్తమమైన విద్యా వాతావరణానికి నిదర్శనమని , అందులో భాగమైన ఫిట్జ్ విలియం కాలేజ్ లో భారత ప్రముఖులైన నేతాజీ సుభాష్ చంద్రబోస్, శంకర్ దయాల్ శర్మ ,విజయ్ బాబా, ఎంఎస్ స్వామినాథన్ ,అమర్త్యసేన్ వంటి మహానుభావులు విద్యనభ్యసించిన ఈ కాలేజీలో వర్క్ షాప్ మరియు కాన్ఫరెన్స్ కు హాజరు కావడం గర్వంగా ఉందని, డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. జూలై 2వ తారీఖు నుండి 9వరకు, వారం రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలలో దేశ మరియు తెలంగాణ ప్రైవేటు విద్యావ్యవస్థలలో మార్పులను తీసుకురావడానికి, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మన విద్యాసంస్థలలో పెంపొందించడానికి అదేవిధంగా నీసా- కేంబ్రిడ్జ్ విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసే విధంగా ఫలప్రదమైన చర్చలు జరిగినట్లు అదేవిధంగా డాక్టర్ పరంజ్యోతి వన్ వీక్ ప్రోగ్రాం ఇన్ ఎడ్యుకేషన్ సందేశం అందర్నీ ఆకట్టుకున్నాదని ఆయన తెలియజేశారు, అనంతరం 22 మంది సభ్యుల బృందం ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో న్యూటన్ విద్యను అభ్యసించిన ట్రినిటీ కాలేజ్ ను సందర్శించటం, అక్కడ ఆల్బర్ట్ ఐన్స్టీన్ థియరీ బోర్డును చూడటం గర్వంగా ఉందని సభ్యులు తెలియజేశారు. అక్కడి పద్ధతులను పైలెట్ ప్రాజెక్టుగా భారతదేశంలోని కొన్ని విద్యాసంస్థల్లో చర్చలు అనంతరం ప్రవేశపెట్టనున్నట్లు ట్రస్మా మరియు నీసా ప్రతినిధులు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు తో పాటు ట్రస్మా సంఘం రాష్ట్ర సలహాదారులు సొగాని కొమరయ్య కరీంనగర్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా సలహాదారులు బి రమణ రావు, పట్టణ సలహాదారులు జగన్మోహన్రావు పాల్గొన్నారు.




## సౌత్ ఏషియన్ దేశాల సదస్సులో పాల్గొన్న గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి

వరంగల్ (వాయిస్ టుడే): బంగ్లాదేశ్ రాజధాని ఢాకా లో ప్రజా పారిశుధ్యం అంశంపై జరుగుతున్న సౌత్ ఏషియా దేశాల సదస్సులో గురువారం మొదటి రోజున వరంగల్ నగరం తరపున ప్రాతినిధ్యం వహించి వరంగల్ నగరంలో చేపట్టి, అమలు పరుస్తున్న నూతన ఆవిష్కరణలు, పారిశుధ్య విధానాలపై గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రసంగించినారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి కేటీ రామారావు సహకారంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన వరంగల్ మహా నగరంలో పట్టణ ప్రగతి కార్యక్రమం అమలు చేస్తున్నామని, పారిశుద్ధ్య పనుల్లో ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని అన్నారు. స్వచ్ఛ వరంగల్ కోసం తీసుకుంటున్న చర్యలు, ప్రస్తుతం అమలు అవుతున్న ఆధునిక సాంకేతిక విధానాలను వివరించినారు. వరంగల్ నగరానికి 2017 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు ఓపెన్ డిఫికెషన్ ఫ్రీ సిటీ (ఓ.డి.ఎఫ్) డబుల్ ప్లస్ దక్కిందని, అత్యాధునిక విధానాలతో మానవ వ్యర్థాల నిర్వహణ, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ అమలు చేస్తున్నట్లుగా ఈ సదస్సులో మేయర్ గుండు సుధారాణి వివరించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సదస్సులో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా నార్త్ సిటీ మేయర్ అతికుల్ ఇస్లాం, Mr. శ్యామల్ దత్తా, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, అస్కి డైరెక్టర్ ప్రొ.శ్రీనివాసాచారి, ఆస్కీ ప్రతినిధి డా.స్నేహలతా తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం

వరంగల్: ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా ముఖ్యులతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో చురుగ్గా పనిచేస్తూ,బీజేపీ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని,సంక్షేమ పథకాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని 3800 కోట్లతో బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని అటు విద్య ఇటు వైద్యంలో టాప్ లో ఉన్నామని గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని ఏ విధంగా వెనుకబడేశారనేది వివరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేగా తాను ఈ నియోజక వర్గాన్ని ఎంత గొప్పగా అభివృద్ధి చేశాము అనేది సోషల్ మీడియా కార్యకర్తలకు ఎమ్మెల్యే క్లుప్తంగా వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో ఈ నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని మనం చేసిన పని చెప్పుకుంటు ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారియర్స్ కు దిశానిర్దేశం చేశారు కష్టపడితే కచ్చితంగా గుర్తింపు ఉంటుందని సోషల్ మీడియా వారియస్స్‌కు ఎమ్మెల్యే నన్నపునేని భరోసానిచ్చారు.

## ఏఐసీసీ అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వాకిటి శ్రీహరి



మక్తల్ జులై 21 (వాయిస్ టుడే): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి కలిశారు. ఖర్గే జన్మదినం పురస్కరించుకొని శాలువా, బొకేతో సత్కరించారు. ఖర్గే నాయకత్వంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో కాంగ్రెస్ తోపాటు ఇతర మద్దతిస్తున్న పార్టీల సహకారంతో రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. రాబోయే మూడు నెలలు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## నగరకాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, జూలై : 21( వాయిస్ టుడే): ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఓటమి ఎరుగని నాయకులని తొమ్మిది సార్లు శాసనసభకు ఎన్నికై రికార్డు సృష్టించారని,పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరించారని,ఇప్పుడు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో శశిథరూర్ పై గెలుపొంది ఏఐసిసి అధ్యక్షులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి,జీడి రమేష్,దన్న సింగ్, ఎండి చాంద్,కుర్ర పోచయ్య,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షేక్ శేహెన్షా,మహమ్మద్ భారీ,అష్రఫ్ ఖురేషి,గాదె శివరాం,ఇమామ్, నర్సింహ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, అజ్మత్,నదీమ్,ఇమ్రాన్,కమల్ పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలి

### బాధ్యులైనఅవినీతి అధికారులను సస్పెండ్ చేయాలి: సిపిఐ నగర కార్యదర్శి

### కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు డిమాండ్




కరీంనగర్ జూలై 21(వాయిస్ టుడే )నగరపాలక సంస్థలో జరుగుతున్న అవినీతిని అడ్డుకట్ట వేసి, అవినీతికి పాల్పడుతున్న అధికారులను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ప్రధాన ద్వారం వద్ద ధర్నా శుక్రవారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజులు మాట్లాడుతూ కాంట్రాక్టర్లతో ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై పనులు చేయిస్తున్నారని తనిఖీ చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులను అడ్డుకోవాల్సిన అధికారులే అవినీతి నీ ప్రోత్సహించడం పనుల అంచనాలను తమకు ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగా పెంచుతూ బిల్లులు తయారు చేస్తూ దోచుకుంటున్నారని గత కొన్ని సంవత్సరాల పనులపై విచారణ జరిపితే నిజాలు బట్టబయలు అవుతాయన్నారు. పనుల్లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆక్రోషం వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడ చూసినా నాసిరకం పనులే జరిగాయని, బైపాస్ రోడ్ వన్ టౌన్ ఏరియా సదాశివ పల్లి కాపు వాడ, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చౌరస్తావిధ జంక్షన్ల పనుల్లో కూడా అవినీతి జరిగిందని ఇది నగరపాలక చరిత్రలో పెద్ద అవినీతికర సంఘటనని పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్న మేయర్, కమీషనర్ పట్టించుకోకపోవడం సిగ్గుచేటుఅని అన్నారు. ఎస్ఎస్ఆర్ పరిగణలోకి తీసుకోలేదని తీసుకునేందుకు ఎవరికి అవకాశం ఇవ్వకుండా వివిధ పేర్లతో కొటేషన్లలోని ప్రతిపాదనలు తయారుచేసి కాంట్రాక్టర్ల తో కలిసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. అంచనాలకు మించి బిల్లులు చెల్లిస్తున్న డిఈ ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు చిన్నవేణి ఐలయ్య, హేమంత్, పాశం బాపురెడ్డి, సందీప్ రెడ్డి, గూళ్ల సాంబరాజు, బిజిగిరి కిరణ్, ప్రవీణ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మాటలు కోటలు దాటాయి



మక్తల్ జులై 21 (వాయిస్ టుడే) కానీ రైతులకు రైతుబంధు పైసలు పడలే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు గురించి బహిరంగ సభలలో ఉత్తర ప్రగల్ బాలు పలుకుతుంటారు కానీ వాన కాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పొలం పనులు ప్రారంభించిన అన్నదాతలకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రైతుబంధు అందలేదు లక్షల మంది రైతులు ఆ పైసల కోసం బీద రైతులు ఎదురుచూస్తున్నారు వానాకాలం ప్రారంభం కావడంతో ముందుగా వరి నారులు పోసిన చాలావరకు పత్తి సాగుపై మల్లారు వరి విత్తనాలు కొనుగోలుకై పత్తి విత్తనాల కొనుగోలుకై రైతుల దగ్గర పైసలు అయిపోయినాయి అయితే ఇప్పటివరకు రైతుకు రైతుబంధు నగదు అందలేదు. రైతు ప్రభుత్వమని గప్పాలు కొట్టుకోవడం కాదు రైతులకు రైతుబంధు తొందరగా వేయాలని డిమాండ్ చేస్తున్నాం రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయకపోగా వడ్డీలు మీద వడ్డీలు పడి అప్పు పెరిగి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు వానాకాలం పెట్టుబడి కొరకు వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లి ఎక్కువ మొత్తం వడ్డీ చెల్లించి పెట్టుబడికి పైసలు తీసుకుంటున్నారు అప్పు తీసుకొని నష్టపోతున్నారు ఇకనైనా ప్రభుత్వం వెంటనే రైతుబంధు విడుదల చేయాలని రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వము మొండి వైఖరి వహిస్తే రైతు పక్షపాతిగా రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వము రైతుబంధు చేసే వరకు పోరాడుతామని హెచ్చరిస్తున్నాం

## అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్‌లు పరిశీలించిన సిపి రెమా రాజేశ్వరి!



పెద్దపెల్లి జిల్లా: జూలై 21 (వాయిస్ టుడే న్యూస్) రామగుండం కమిషనరేట్ పరిధిలో భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి డిజిపి ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి) ఆదేశించారు. మంచిర్యాల జోన్ చెన్నూర్ మండలం, బతుకమ్మ వాగు వంతెన సైడ్ వాల్ మరమ్మత్తు పనులు, కోటపల్లి మండలం లోని అంతరాష్ట్ర సరిహద్దు బ్రిడ్జ్, అన్నారం సరస్వతి బ్యారేజ్ లను సందర్శించి ప్రాణహిత వరద ఉధృతి ని పరిశీలించారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పాత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి ముందస్తుగా తరలించాలని అన్నారు. పట్టణంలోని చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించి, నిఘా ఉంచాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ మోహన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసు దేవా రావు, చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్, కోటపల్లి ఎస్ఐ సురేష్, తదితరులు ఉన్నారు.

## అశ్వాపురం సిఐ గా బాధ్యతలు చేపట్టిన రవీందర్



అశ్వాపురం, జులై 21. (వాయిస్ టుడే న్యూస్ ): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం నూతన సీఐగా రవీందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ములుగు జిల్లాలో సీఐగా పనిచేస్తూ అశ్వాపురం సిఐ గా బదిలీ అయ్యారు. ఇక్కడ ఉన్న సీఐ సిహెచ్ శ్రీనివాస్ ను హైదరాబాద్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ రవీందర్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## బాణాల రామి రెడ్డి దశదిన కర్మలకు హాజరైన బోల్లొజు అయోధ్య



అశ్వాపురం, జులై 21.(వాయిస్ టుడే న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బాణాల రామిరెడ్డి గత కొంతకాలం క్రితం మరణించారు. శుక్రవారం బాణాల రామి రెడ్డి దశదిన కర్మలకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి హాజరై చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు మేలపుర సురేందర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయిపూడి రాజేష్, అక్కి నరసింహారావు,అక్కనపల్లి నాగేంద్రబాబు, గంట క్రాంతి కుమార్ రెడ్డి, కనితం ఉపేందర్ రావు, సబ్కా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ అత్యాచార మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ఉపాధ్యాయ, విద్యార్థి, బహుజన సంఘాలు




కామారెడ్డి జిల్లా:జులై 21(వాయిస్ టుడే ప్రతినిధి): మణిపూర్ లోని మెజార్టీ వర్గమైన మేయితీయులు, మైనార్టీ వర్గమైన కుకీ జో గిరిజన తెగల అమ్మాయిలను ముగ్గురిని మణిపూర్ రాజధాని ఇంపాల్ కు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంగ్పొక్ సెక్మయ్ సమీపంలో ఈ నెల నాలుగున ముగ్గురమ్మాయిలను బహిరంగంగా వివస్త్రలను చేసి, నగ్నంగా ఊరేగించి ఆ అమ్మాయిలపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెంకట మాట్లాడుతూ డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ముందు వర్షంలో మణిపూర్ సంఘటనకు నిరసన తెలియజేశారు మనుషులు మతం పిచ్చిలో పడి మానవత్వాన్ని మరిచిపోయి తోటి మనిషి తోటి మనిషిని హింసించడం హేయమైన చర్యగా అభివర్ణించారు మనీ పూర్ లో మతం, కులం పేరు మీద చాలా దాడులు జరుగుతున్నాయి అక్కడ ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దీనికి బాధ్యత వహించి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఓట్ల కోసమే దళితులు కావాలి కానీ హక్కుల కోసము సమానత్వము కోసము దళితుల అవసరం లేదు అనే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బాలరాజు ,అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగి రాజలింగం గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్త్రీల మీద దాడులు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మోడీ గారు గాని అమిత్ షా గాని కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని చెప్పారు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని మహిళలను రేప్ చేసి చంపి వేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వెంటనే నిందితుల అరెస్టు చేసి శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేయాలని కోరారు. బివిఎం రాష్ట్ర కార్యదర్శి వియం విట్టల్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల వల్లనే స్త్రీలపై దళితులపై అమానుషంగా దాడులు జరుగుతున్నాయని దీనికి మతమే ప్రధాని ఆయుధంగా వారు వాడుతున్నారని కాబట్టి మతం పిచ్చిలో ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో బిజెపికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.తెలంగాణ రచయిత సంగం జిల్లా బాధ్యులు శంకర్ ,కిరణ్మయి,బహుజన విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నారాయణ, పిడి యస్ యూ రాష్ట్ర కోశాధికారి సురేష్ బీడీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ ,టిటిసి జిల్లా అధ్యక్షులు బాలయ్య గారు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల నాయక్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గారు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజ వర్ధన్ గారు, భారతీయ విద్యార్థి సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, అనిల్ కుమార్,అంబేద్కర్ సంఘ జిల్లా బాధ్యులు నారాయణ గారు సాయి మౌర్య గారు నాంపల్లి ,బాబ్యా, గారు



## శిథిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించిన మేయర్ సునీల్ రావు

కరీంనగర్ టౌన్, జూలై 21 ( వాయిస్ తుడ): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని వివిధ ప్రదేశాలలో నగర మేయర్ సునీల్ రావు పర్యటించారు. పట్టణం లోని 33వ డివిజన్ భగత్ నగర్ లో కూలీన రేకుల షెడ్డును పరిశీలించి, వర్షాలకు దెబ్బతిన్న, శిథిలావస్థకు చేరుకున్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి అందులో నివాసం ఉండే వారిని సురక్షిత ప్రదేశానికి తరలించాలని లేదంటే అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని శివారు కాలనీ వాసులు, మరియు లోతట్టు ప్రదేశాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలి అని, నాళాలు మ్యాన్ హోల్స్ ఉంటే వాటి వద్ద హెచ్చరిక బోర్డులు ఉంచాలి అన్నారు.



## హలో మాదిగ ఛలో జగిత్యాల -విశ్వరూపం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

### 27న జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక

జగిత్యాల(జులై 21,23)వాయిస్ టుడే:జులై 27 న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ లో పట్టణ ఇంచార్జ్ బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం గంగారాం మాట్లాడారు. వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ, ఉపకులాలు ముందుకు రావాలని కోరారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టి ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు. ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ రానున్నారని దూమాల గంగారాం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, 11వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల అనిల్ 12 వ వార్డు యూత్ అధ్యక్షులు నితిన్, రవి, మల్లేష్, చంద్రయ్య, రాజబాబు, రాజేష్, శివకృష్ణ, రవి, నిరజన్, రమేష్, బిమయ్య, రాజేష్, సాయికృష్ణ, వినీత్, శ్రీరామ్, నితిన్, బన్నీ, రాహుల్, రిషి, నివాస్, విఘ్నేష్, కిషోర్, రమేష్, విష్ణు, చరణ్, బన్నీ, సురేందర్, రవికుమార్, లడ్డు, బబ్లూ, అభి రామ్, చరణ్, అజయ్, శివ, అరుణ్ లు ఉన్నారు.

### మెట్‌పల్లిలో ఆర్టీసి బస్సు టైర్ కింద తల పెట్టిన మహిళ

## మెట్‌పల్లిలో ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతతో ఓ ప్రమాదం తప్పింది

మెట్పల్లి (జులై 21,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లా మెట్‌పల్లి నుంచి జగిత్యాలకు వెళుతున్న ఆర్టీసీ బస్సు టైరు కింద ఓ మహిళ తల పెట్టగా అదే సమయంలో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు కేకలు వేయడంతో అకస్మాత్తుగా డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో ఆ మహిళకు ప్రాణాపాయం తప్పింది.


## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తాన్ని అందజేత



కామారెడ్డి జిల్లా:జులై 21(వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో రాజమండ్రి చెందిన సాయి (8) కి అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఐవీఎఫ్ యూత్ రాష్ట్ర సెక్రెటరీ వీరేందర్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ఆపరేషన్ విజయవంతం అయ్యేలాగా కృషి చేయడం జరిగిందని ఐ.వి.ఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాత వీరేందర్ కు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ పాల్గొనడం జరిగింది.

## గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడండి

### ఇరిగేషన్ అధికారులు సూచించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, జులై 21 (వాయిస్ టుడే న్యూస్) గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద నీరు చేరడం ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేస్తున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ సమస్య లేకుండా చూడాలని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు... ఎల్లంపల్లి ప్రాజెక్టు గెట్లు ఎత్తివేస్తున్న నేపథ్యంలో గోదావరి నదికి అధిక మొత్తంలో వరద నీరు చేరడం జరుగుతుందని గత సంవత్సరం బ్యాక్ వాటర్ కారణంగా గోదావరిఖని పట్టణం సప్తగిరిగిరి కాలని వరద నీటిలో మునిగి ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గోదావరి నది పరిసర ప్రాంతాలు బ్యాక్ వాటర్ సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజయ్య



రఘునాథపల్లి, జులై 21, (వాయిస్ టుడే): పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం గొప్ప వరమని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ, షాధిముబారఖు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 52 మంది లబ్ధిదారులకు రూ.52,31,061 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన కళ్యాణలక్ష్మీ, షాధిముబారఖు చెక్కులు ఎస్సి 38, ఎస్టీ 11, ఓసి 1, షాధిమురాఖు 2 మొత్తం 52చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దేశంలోనే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పేదింటి కుటుంబాలు కుతుర్ల పెళ్లిళ్లు చేయాలంటే అటు కట్నాలు, కానుకలతో పాటు ఇటు పెళ్లి ఖర్చులు అనే సరికి ఆకుతుర్ల పెళ్లిళ్లు చేసేసరికి అప్పులు చేసిన తండ్రులు ఆవడ్డీలు కట్టలేక, అప్పు తీర్చలేక అప్పుల బాధతో అమ్మాయిలను కన్నా తండ్రులు ఆత్మహత్యలు చేసుకోవడం తగ్గాయని తెలిపారు. పేద ప్రజలకు, రైతులకు ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలు ఆపకుండా నిరంతరం అమలు చేస్తున్న గొప్ప మానవత మూర్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ అన్వర్, ఆర్ఐలు బలరాం, అన్వేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, నియోజకవర్గం ఇంచార్జీ వై. కుమార్ గౌడ్, పిఏసీఎస్ కంచనపల్లి చైర్మన్ చీమలపాటి రవీందర్ జీ, కేమిడి రాజు, దేవేందర్ రెడ్డి, ముసిపట్ల అశోక్, మడ్లపల్లి సునీత, తిప్పరపు రమ్య, తిప్పరపు మమత, ధోనికేల రమాదేవి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదు

### అర్ధవార్షిక సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి జిల్లా: జులై21(వాయిస్ టుడే ప్రతినిధి): పోలీస్ స్టేషన్ లో వచ్చిన ఫిర్యాదులపై కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అర్ధ వార్షిక సమీక్షా సమావేశంలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ బి.శ్రీనివాస రెడ్డి పోలీస్ స్టేషన్, సర్కిల్ మరియు సబ్ డివిజన్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా కేసులు మరియు కేసు ఫైలు పరిశీలించి ఎస్సైలు, సిఐలు, డిఎస్పీ కు వేగవంతంగా విచారణ పూర్తి చేసి, కోర్టుల యందు కూడా సరియగు సమయములో సాక్షులనుప్రవేశపెట్టి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తెసుకోవాలని తెలియజేశారు. శిక్షల రేటు (కన్విక్షన్) పెంచడము వలన నేరస్తులకు శిక్ష కచ్చితంగ పడుతుంది అనే భయము కలిగి నేరాలు తగ్గుతాయని సూచనలు చేయడం జరిగినది. వర్షాలు ఎడతెరుపు లేకుండా కురవడం వలన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఎక్కడైనా ప్రమాదము కలిగే విదముగా అవకాశం ఉన్నది అని తెలువగానే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూసుకోవాలని తెలిపినారు. కామారెడ్డి జిల్లాకు చెందిన మరియు కామారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 22 మంది యస్.ఐ అధికారులను జోన్-III రాజన్న లోని మెదక్, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు బదిలీ కాగా వారు జిల్లాలో అందించిన సేవలకు గాను జిల్లా యస్పి అందరినీ సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో OSD జే. అన్యోన్య, బాన్సువాడ, ఎల్లారెడ్డి డీఎస్పీలు ఇన్స్పెక్టర్లు మరియు ఎస్ఐలు హాజరు కావడం జరిగింది.



ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే జన్మదినోత్సవం సందర్భంగా బెంగుళూరులోని తన నివాసంలో ఖర్గే గారిని కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్షయ్య, ఈ సందర్భంగా టీటీడీ పాలక మండలి సభ్యురాలు వసంత కవిత తదితరులున్నారు.




## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్!

పెద్దపెల్లి జిల్లా జూలై 21 (వాయిస్ టుడే న్యూస్): పెద్దపల్లి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా. 24X7 కంట్రోల్ రూంను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని , ఎమైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూం నంబర్ 7995070699 కు ప్రజలు ఫోన్ చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.



## నూతన సీఐని కలిసిన దోసపాటి

అశ్వాపురం, జులై 21. (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను శుక్రవారం శివకామేశ్వరీ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్ట్ అధికారి నవీన్, ప్రముఖ న్యాయవాది గురు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ (వాయిస్ టుడే 21:) నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గంకు చెందిన ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ ఢిల్లీలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన తన ముఖ్య అనుచరులతో పాటు మాజీ ప్రభుత్వ విప్ ఇరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గత కొద్ది రోజుల క్రితం గత కొద్ది రోజులుగా బాల్కొండ నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న చర్చకు నేటితో స్థిరపడింది .2018 లో జరిగిన అసెంబ్లీ బాల్కొండ అసెంబ్లీ ఎన్నికల్లో బి.ఎస్ .పి.పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బా.రా.స అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి పై ఓటమి పాలయ్యారు. ప్రజలకు తాను చేస్తున్న సేవా కార్యక్రమాల వల్ల నియోజవర్గ ప్రజలకు చేరువయ్యారు ఎన్నికల్లో సుమారు 42,000 పైచిలుకు ఓట్లను సాధించి రెండవ స్థానంలో నిలిచారు. తర్వాత కొన్ని రోజుల తర్వాత బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి నియోజవర్గంలో ఆపదలో ఉన్న ప్రజలకు తనవంతుగా ఆర్థిక సాయం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా గత కొంతకాలంగా ఆయన బిజెపిలో చేరుతాడని ఊహగానాలు విలువైనప్పటికీ బిజెపిలోని ముఖ్య నాయకుడు అడ్డుకుంటున్నారని ప్రచారం కూడా సాగింది, దీంతో బిజెపిలో చేరుతాడని ప్రచారం కాస్త ఆగిపోయింది .సునీల్ రెడ్డి తన రాజకీయ గురువు అయినటువంటి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డితో ఉన్నటువంటి సత్సంబంధాల వల్ల పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు.





## ఎన్నికలకు ముందుగానే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్

గంభీరావుపేట జులై 21 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యాయపరమైన అంశాలతో బదిలీలు ఆలస్యమైతే వెంటనే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు భోయన్నగారి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందే పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ కాలంలో ఒక్క పదోన్నతి కూడా పొందకుండా ఉపాధ్యాయులు రిటైర్ అవుతున్న సందర్భం ఒక్క పాఠశాల విద్యాశాఖలోనే ఉందని, వెంటనే పదోన్నతుల షెడ్యూలు ప్రకటించకపోతే తిరిగి మళ్ళీ ఎన్నికల షెడ్యూల్ తో మళ్లీ సంవత్సరం గ్యాప్ ఏర్పడే అవకాశం ఉందని ప్రభుత్వం పదోన్నతులకే ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు. పండితులు, పిఈటి ల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 1/7/2023 నుండి పే రివిజన్ చేయాల్సి ఉన్నందున, వెంటనే ఇంటీరియరమ్ రిలీఫ్ ప్రకటించి పిఆర్సి కమిటీని నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరిస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికలకు ముందుగానే పాత పెన్షన్ పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సుంకుశీల ప్రభాకర్ రావు, నాగరాజు,రామచంద్రం, మహేష్ , మహేష్, కోపుల బాలకిషన్ పాల్గొన్నారు.



## దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో నేడు 325 మందికి లర్నింగ్ లైసెన్స్

### సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో పరీక్షకు హాజరైన వాహనదారులు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 21, ఈరోజు అప్పనపల్లి, అచ్చుమాయిపల్లి, ఆకారం, పెద్ద చీకోడ్, ఆరేపల్లి, పద్మనాంపల్లి, హసన్ మీరాపూర్, వాసులు యువతి యువకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు దుబ్బాక చరిత్రలో మొట్టమొదటిసారిగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారందరికీ డ్రైవింగ్ లైసెన్స్ కల్పించాలని మంచి ఉద్దేశంతో నియోజకవర్గ ప్రజలందరికీ తన సొంత డబ్బులతో లైసెన్స్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిందే, ఇచ్చిన గడువు ముగిసే నాటికి 12,689 మంది వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నమోదు చేసుకున్నారు. స్లాట్ లభ్యతను దృష్టిలో ఉంచుకొని రోజువారీగా స్లాట్ బుక్ చేసి లబ్ధిదారులకు డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేస్తున్నారు. ఈరోజు సిద్ధిపేట ఆర్టీవో కార్యాలయంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కల్పిస్తున్న ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కు 325 మందికి స్లాట్ బుక్ చేయగా అందరూ హాజరయ్యారు. వీరందరికీ లర్నింగ్ లైసెన్స్ అందజేయడం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈరోజు అప్పనపల్లి , అచ్చుమాయి పల్లి, ఆకారం, పెద్ద సీక్రెట్, ఆరేపల్లి, పద్మనాంపల్లి, అసన్ మీరాపూర్, గ్రామాలకు చెందిన వారు హాజరయ్యారు, ఇకనుండి ఈరోజు వారీగా స్లాట్ లను బుక్ చేశామని ఈ ప్రక్రియ ను స్లాట్ లభ్యమైన విధంగా వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రాజ్యలక్ష్మి గుండెపోటుతో దుర్మరణం

కరీంనగర్ టౌన్, జూలై 21 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రాజ్యలక్ష్మి గుండెపోటుతో ఉదయం గం.10.20 నిమిషాలకు వారి స్వగృహం లో మరణించారు. గత 3½ సంవత్సరములు గా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(ఎఫ్ ఏ సి)గా సేవలందిస్తున్నారు. వారి భౌతిక కాయానికి జిల్లా కలెక్టర్ అర్ వి కర్ణన్ నివాలు అర్పించి మాట్లాడుతూ వారి మృతి జిల్లా ఇంటర్మీడియట్ విద్యా రంగానికి తీరని లోటు అని. మృదుస్వభావి, క్రమశిక్షణ, నిజాయితీ గా సేవలందించారు అన్నారు. రాజ్యలక్ష్మి టైపిస్ట్ గా ఉద్యోగం లో చేరి, జూనియర్ లెక్చరర్, ప్రిన్సిపల్ గా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా సేవలందించారు. వారి భర్త తపాలా శాఖ లో పదవి విరమణ అయ్యారు. వారికి ఇద్దరు పిల్లలు కుమార్తె, కుమారుడు వారిద్దరూ వివాహము జరిగి ఉద్యోగం లలో స్థిరపడ్డారు. రాజ్యలక్ష్మి సొంత జిల్లా సిరిసిల్లా, గత 30 సం. లు గా కరీంనగర్ లో చైతన్యపురి లో స్థిరపడ్డారు. వారి భౌతిక కాయానికి అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, లెక్చరర్లు మరియు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారులు సందర్శించి నివాళులు అర్పించారు.



## ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల వాహనాల పంపిణీ

కామారెడ్డి జిల్లా జూలై 21 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సంచార చేపల వాహనములు, మూడు చక్రాల వాహనములు, ఐస్ బాక్సులు సబ్సిడీపై మంజూరు చేయుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి వరదారెడ్డి తెలిపారు. దరఖాస్తులో వాహనం మోడల్, కంపెనీ తెలియజేస్తూ ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కేటగిరీల ప్రకారం అనుమతి పొందిన యూనిట్లు మాత్రమే సప్లయి చేయబడుతాయి. కామారెడ్డి జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు ఆసక్తి, అర్హత గల వారందరూ జిల్లా మత్స్యశాఖ అధికారి, కామారెడ్డి కార్యాలయములో సంబంధిత పత్రాలతో పాటు దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకము చేపల రవాణా, చేపలతో తయారు చేయబడే ఆహార ఉత్పత్తులను విక్రయిస్తూ జీవనోపాది పొందే వారి కొరకు ప్రవేశపెట్టబడినది. ఇందులో ఎస్.టి., ఎస్.సి. మహిళలకు 60 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీ కలదు. ఇట్టి అవకాశాన్ని అర్హత గలవారందరూ ఉపయోగించుకోవాలని కోరనైనది. కావున అర్హత, ఆసక్తి ఉన్నవారు ఔత్సహికులైన వారి నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. తేది. 26/07/2023 సాయంత్రం 5.00 గంటలలోగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయములో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

వాయిస్ టుడే
జనగళం - మనచిత్రం
హైదరాబాద్
శనివారం 22 జూలై 2023

# అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్

కరీంనగర్ జూలై 21(వాయిస్ టుడే )జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. శుక్రవారం భారీ వర్షాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో. అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు, ప్రజలు సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 18004254731 కు కాల్ చేయాలని తెలిపారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి 24 గంటలు పర్యవేక్షించాలన్నారు. జిల్లా అధికారులు తహశీల్దార్లు, ఎంపీడీఓ, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్లు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వాట్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు మహేశ్వర్, హరి సింగ్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెలలో బాల్కొండ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ

### ప్రారంభ ఏర్పాట్లపై నియోజకవర్గ అన్ని మండలాల తహిసిల్దార్లతో మంత్రి వేముల సమీక్ష

వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చే నెలలో(ఆగస్టు) అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,గృహ నిర్మాణ మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బాల్కొండ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో నిర్మాణం పూర్తి అయిన,చివరి దశలో ఉన్న,పురోగతిలో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలపై శుక్రవారం నాడు ఆర్డీవో, అన్ని మండలాల తహిసిల్దార్లతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. నిర్మాణం పూర్తి అయిన,పురోగతిలో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల వివరాలు మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతర్గత సి.సి రోడ్లు,డ్రైన్లు,డ్రింకింగ్ వాటర్,ఎలక్ట్రిసిటీ ఇతర మౌళిక సదుపాయాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఫినిషింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇండ్లతో పాటు,నిర్మాణ చివరి దశలో ఉన్న ఇండ్లు ఈ నెల ఆఖరు వరకు సిద్ధం చేసి ఆగస్టులో లబ్ధిదారులకు పంపిణీ చేసేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి మరోమారు అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఆర్డీవో వినోద్ కుమార్,బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు,ఆర్ అండ్ బి ఎ.ఈ నర్సయ్య,మంత్రి ఓఎస్డి విజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కోటపాటి నర్సింహనాయుడు,బద్ధం ప్రవీణ్ రెడ్డి, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావుకు ఘనస్వాగతం

రఘునాథపల్లి, జులై 21, (వాయిస్ టుడే) లయన్స్ క్లబ్ 320ఫ , జిల్లా గవర్నర్ యన్. వెంకటేశ్వరరావు గారు అమెరికా లోని బోస్టన్ లో ప్రమాణస్వీకారం చేసి మొదటి సారగా స్వదేశానికి వస్తున్న సంధర్భంగా శుక్రవారం వారికి స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు ఘనస్వాగతం పలికారు.అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక విజయదుర్గా మాత ఆలయం లో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ జోన్ చైర్మన్ లయన్ గంద్ర శ్రీకాంత్, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, క్లబ్ అధ్యక్షుడు పి. శంకర్ రెడ్డి, కార్యదర్శి యం.శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె. ప్రదీప్ కుమార్, సీనియర్ లయన్ శంకరయ్య,కందుల అనిల్ కుమార్, లక్ష్మణ్,రవి కుమార్, రాజు, శ్రీనివాస్, కృష్ణ కుమార్, మునిరాజ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాట్లాడే మాటలకు హద్దుండాలి కేటీఆర్

### మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులుకావలి రవి



మక్తల్ జులై 21 (వాయిస్ టుడే): రేవంత్ పచ్చ పార్టీ నుంచి వచ్చినోడా మరి సుద్దపూస లెక్క మాట్లాడుతున్న నువ్వు , నీ అయ్యా ఎక్కడోళ్లు తెలంగాణ ని ఉద్దరించడానికి ఆకాశం నుండి ఊడిపడ్డారా సాగినన్నాళ్లు టీడీపీల ఊడిగం చేసి తేడా వచ్చిన తర్వాత ఎప్పటినుండో తెలంగాణకోసం కొట్లాడుతున్న నేతల పంచన చేరి అమరుల బలిదానాలతో సాధించిన తెలంగాణ లో కాలం కలిసొచ్చి గద్దెనిక్కిండు నీ అయ్య KCR నువ్వు చప్పుడు చేయకుండా అమెరికా నుండి వచ్చి అయ్య కందాన్లా మంత్రి వయ్యి ఇప్పుడు దర్జా వెలగబెడుతుంటివి ఒక్క ముచ్చట చెప్పు ఇప్పుడు మీ ప్రభుత్వంలో తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళు ఎంతమంది నీ అయ్యలాగా టీడీపీని ముంచివచ్చి మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా దర్జాగా తెలంగాణ సొమ్ము దోచుకున్న దగాకోర నేతలెంతమంది చిల్లర రాజకీయాలు చేసొద్దైతే రేవంత్ కూడా నీ అయ్య పంచనో , మోడీ పార్టీలోనే చేరేటోడు కదా మీ అయ్యకొడుకుల దుర్మార్గపు పాలన, దోపిడీ చూసిండు గనుకనే టీడీపీకి భేషరతుగా రాజీనామా చేసి కష్ట నష్టాలకోర్చి, మాటకు కట్టుబడి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరిండు రేవంత్ రెడ్డి అయ్యా కేటీఆర్ అధికారమదంతో నీ ఇష్టమొచ్చినట్లు నోరుజారితే కర్రు కాల్చి వాతపెడుతారు తెలంగాణా జనం మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కావలి రవి అన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజల కొరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు



అశ్వాపురం, జులై 21. (వాయిస్ టుడే న్యూస్ ) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గోదావరి ముంపు ప్రాంతాల ప్రజల కొరకు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్, మొండికుంటలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం జడ్పీ సీఈవో విద్యాలత పునరావాస కేంద్రాలను సందర్శించారు. బీసీ హాస్టల్ లోని పునరావస కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, బీసీ హాస్టల్ వార్డెన్ టీవీ నరసింహారావు, ఏఎన్ఎంలు, తిరుపతమ్మ, శైలజ, ఆశ వర్కర్, హాస్టల్ సిబ్బంది రమేష్, రాజారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్



నిజాంబాద్ (వాయిస్ టుడే21:) వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ ఆర్మూర్ పట్టణంలో గత 4 రోజుల నుంచి ఈగదాటిగా వర్షం కురుస్తున్నందున ప్రజలు ప్రవక్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతోమాట్లాడారు గత 4 రోజుల నుంచి ఆర్మూర్ పట్టణంలో వర్షాలు కురుస్తున్నందున పాత ఇండ్లలో ఉన్నవారు జాగ్రత్త ఉండాలి అన్నారు. ఇల్లు కూలిపోయే స్థితిలో ఉన్నట్లయితే మునిసిపల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్య వార్డుల వారీగా అధికారులు నియమించినట్లు వివరించారు. వీరు ఎప్పటికప్పుడు వాడల్లో పర్యటించి పరిస్థితిని శ్రమిస్తారు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పట్టణం ప్రజలు అనవసరంగా రోడ్లపై తిరగవద్దని ఆయన సూచించారు, పక్కన విద్యుత్ స్తంభాల పక్కన నిలుచు వద్దని ఆయన తెలిపారు.



## సుడిగాలి పర్యటన చేసిన మామిడి

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన మామిడి మోహన్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ జూలై 21, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన నగరం నాగరాజు మరియు క్రితం ప్రమాదవశత్తు మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట గ్రామ యువకులు ఎఎంసి డైరెక్టర్ అభిలాష్, యువజన నాయకులు రాజు, హర్షిత్, పవన్, మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాస్ చారి, సోషల్ మీడియా యువకులు రాజు, ప్రశాంత్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు?.

## నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ పనుల పూర్తి చేయాలి

### వరంగల్ బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్ క్రైం, జూలై 21, (వాయిస్ టుడే ప్రతినిధి) నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమీషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన స్మార్ట్ సిటీ సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లు, పి.ఎం.సి లతో కమీషనర్ సమీక్షిస్తూ స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా బల్దియా పరిధి లో కొనసాగుతున్న పనులైన భద్రకాళి బండ్, బయో మైనింగ్, లాండ్రో మార్ట్, స్మార్ట్ రోడ్ లు, ట్రాన్స్ ఫర్ స్టేషన్ లు, కల్వర్టు నిర్మాణ పనులు,డ్రైన్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ నిర్దేశిత పనులను పూర్తి చేయడానికి వారం వారిగా లక్ష్యాలను సూచించడం జరుగుతుందని,వాటిని చేరుకునేలా కాంట్రాక్టర్లు,పి.ఎం.సి,అధికారులు,సమన్వయం తో పనిచేయాలన్నారు.

## నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్, ఆర్మూర్ నూతన ఎసిపి కి మంత్రి వేముల శుభాకాంక్షలు



వేల్పూర్: నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన యాదిరెడ్డి శుక్రవారం నాడు వేల్పూర్ లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ నూతన ఎసిపి గా బదిలీపై వచ్చిన ఎం.జగదీశ్వర్ మంత్రిని వేల్పూర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భారత్ జూడో యాత్ర సహచరుడు జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కోల్కొండ దుబ్బాకకు విచ్చేయడం జరిగింది



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 21, సందర్భంగా వారిని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్. శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు యాత్రలో జరిగిన విశేషాలను నెంబరు వేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదు



కోడిమ్యల (జూలై 21/23) వాయిస్ టుడే:స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కి కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి మీద లేదనీ శుక్రవారం కొడిమ్యాల మండలం లో వర్షాలకు దెబ్బతిన్న దారులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం విమర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొడిమ్యాల నుండి సూరంపేటకు వెళ్లే రహదారి ప్రమాద స్థాయికి చేరుకుంది. ఇందులో గతంలో పడి ఒకరిద్దరూ మరణించిన సంఘటనలు ఉన్నాయి. అయిన ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు. ఈ దారి కేవలం కొడిమ్యాల సూరం పేట, గంగారం తండా దారులను కలపడమే కాదు కరీంనగర్ నుండి కోరుట్లకు వెళ్లే చాలా మంది ప్రజలు ఈ దారి గుండానే ప్రయాణిస్తుంటారు. ఇక్కడ ఒక బ్రిడ్జి కట్టి సమస్య తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యం. సూరంపెట, కోనాపూర్ గ్రామాల ప్రజలు చాలా అవసరాల కోసం నిత్యం కొడిమ్యాల మండలానికి విచ్చేస్తారు. ఈ దారిలో వరద రావడం వలన విద్యార్థులకు, ప్రయాణికులకు మండల కేంద్రంతో సత్సంబంధాలు తెగిపోతున్నాయని, టి.ఆర్. యస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వళ్ళ రెండు బ్రిడ్జిలు కట్టకుండా పోతారం ఎత్తుపెంచడం ద్వారా ఇలాంటి సమస్య పునరావ




## కాపు సత్రంలో నిత్య అన్నదానానికి సహకరించాలి

### మున్నూరు కాపు సత్రా అభివృద్ధి కృషి

కోదాడ/హుజూర్ నగర్: జులై 21(వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం,మట్టపల్లి క్షేత్రంలోని శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రాష్ట్ర కార్యదర్శి కోల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం మట్టపల్లి లోని అన్నదాన సత్రంలో అన్నదాన సత్ర కమిటీ అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు అధ్యక్షతన ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. అన్నదాన సత్రంలో గదుల నిర్మాణం మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు సహకరించాలన్నారు. కాపు సత్రంలో నిత్య అన్నదానం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించేందుకు కలిసికట్టుగా ఉండాలన్నారు. మట్టపల్లి క్షేత్రం ఎంతో మహిమాన్విత్వం కలిగిన క్షేత్రం అని అన్నారు. రెండు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నందున మట్టపల్లి సత్రం లో సదుపాయాల ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. సమావేశంలో కో కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు, బజ్జూరి నారాయణస్వామి, విజయశ్రీ, పాడి కాశయ్య , తుమ్మల నారాయణ, శాసనాల నాగ సైదయ్య ,పి. జగన్మోహన్రావు , విజయ మాధవి, తిరుపతి వెంకయ్య, గంధం సైదయ్య, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయాలి

### విద్యా బోర్డు కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ



జగిత్యాల(జులై 21,23)వాయిస్ టుడే: దశాబ్దకాలంగా ఇంటర్మీడియేట్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లుగా సేవలందిస్తూ, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గెస్ట్ లెక్చరర్లను ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేయాలని శుక్రవారంనాడు ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియేట్ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకంలో గతంలో పని చేసిన వారిని పరిగణలోకి తీసుకోకుండ కేవలం మెరిట్ ఆధారంగా నియామకం చేపట్టేందుకు ఇంటర్మీడియేట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్దకాలంగా పని చేసిన 1,654మంది గెస్ట్ లెకర్చర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని జీవన్ రెడ్డి రాసిన లేఖలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న వారినే ప్రతి సంవత్సరం. రెన్యూవల్ చేస్తుండడంతో ఇతర ఉద్యోగ నియామకాలు, ఉపాధి వైపు అడుగులు వేయకుండ, వృత్తికి అంకితమై సేవలందించారని అన్నారు. గతంలో గెస్ట్ లెక్చరర్లుగా పీ.జీ. పీ.హెచ్., సెట్, నెట్ చేసిన వారుసైతం పనిచేశారని అన్నారు. దశాబ్ద కాలంగా ఇంటర్మీడియేట్ కళాశాలల్లో అంకిత భావంతో విద్యార్థులకు బోధన చేస్తూ, ఇంటర్ ఫలితాల్లోసైతం ప్రభుత్వ కళాశాలలను ముందు వరుసలో నిలుపడంలో తమవంతు సేవలందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో తమ ఉద్యోగానికి మరింత భద్రత లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ సాధన ఉద్యమంలో సైతం భాగస్వాములయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించడంతో గెస్ట్ లెక్చరర్లు మరింత ఆశతో తమ ఉద్యోగాలను సైతం ఎప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరిస్తారని ఎదురుచూస్తున్న తరుణంలో ఈ ఏడాది గెస్ట్ లెక్చరర్లను రెన్యూవల్ చేయకుండ గెస్ట్ లెక్చరర్ల నోటిఫికేషన్ జారీచేయడంతో దశాబ్ద కాలంగా విద్యార్థులకు సేవలందించిన గెస్ట్ లెక్చరర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గెస్ట్ లెక్చరర్లు ఇతర వృత్తులకు వెళ్లలేక, నూతనంగా గెస్ట్ లెక్చరర్ల నియామకంలో యువతతో పోటీపడలేని పరిస్థితులల్లో, కనీసం సీనియారిటీని కూడా పరిగణలోకి తీసుకోకుండ, పీజీలో మెరిట్ ఆధారంగా లెక్చరర్ల భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, నిరుద్యోగుల మధ్య చిచ్చురేపుతున్నారనే భావనను తలపించేలా నోటిఫికేషన్ ఉందని చెప్పకతప్పదన్నారు. ప్రస్తుతం నోటిఫికేషన్లో కేవలం పీ.జీ.మెరిట్ ఆధారంగా గెస్ట్ లెక్చరర్ల నియామకం చేపట్టనుండడంతో దశాబ్దకాలంగా సేవలందించిన గెస్ట్ లెక్చరర్లు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దశాబ్దకాలంగా గెస్ట్ లెక్చరర్లుగా సేవలందిస్తూ, ఇంటర్మీడియేట్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతున్న గెస్ట్ లెక్చరర్లను గతం మాదిరిగానే ఈ ఏడాది కూడా రెన్యూవల్ చేసి, వారి సేవలను వినియోగించుకోవాలని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాసిన లేఖలో కోరారు.